


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

బుధవారం 06 ఆగస్టు 2025

పేజీలు - 12






# సాగుకు.. ప్రతికూలం!

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

జిల్లాలో విభిన్న వాతావరణంతో రైతుల పరిస్థితి అయోమయంగా మారింది. నాలుగైదు రోజులు భారీవర్షాలు, ఆతర్వాత బెట్ట తీస్తుండటంతో సాగు కష్టంగా మారింది. ప్రస్తుత ఖరీఫ్ ప్రతికూలంగా సాగుతోంది. సీజన్ ప్రారంభమై మూడవ నెల గడుస్తున్నా కనీసం 15 శాతం విస్తీర్ణంలో కూడా పైర్లు సాగుకు నోచుకోలేదు. చాలాచోట్ల విత్తనం పడలేదు. ఆగస్టు వచ్చినా వర్షాభావ (బెట్ట) వాతావరణం కొనసాగుతోంది. దీనికితోడు ఎండలతీవ్రత అధికంగా ఉంటోంది. ముందుగానే కేసీ కెనాల్ నీరు సరఫరా చేయడం ఆయకట్టు రైతుల్లో కాస్తంత పంటల సాగుపై నమ్మకం కలిగిస్తున్నప్పటికీ మెట్టప్రాంతంలో వర్షాధారంపై ఆధారపడిన వారు మాత్రం తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కొన్ని చోట్ల ఇప్పటికే వేసిన పైర్లు వాడుముఖం పడుతుండటంతో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రత్యామ్నాయం పంటలపై రైతులు దృష్టి పెట్టాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు చేస్తున్నారు.

- ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడవనెల గడుస్తున్నా 15శాతం విస్తీర్ణంలో కూడా పడని విత్తనం
- కీలక సమయంలో అనుకూలించని వాతావరణం
- వేసవిని తలపిస్తున్న ఎండలు.. 37 నుంచి 40 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు
- వర్షాధార ప్రాంతంలో వేసిన పైర్లు వాడుముఖం
- ఆందోళనలో అన్నదాతలు..

ప్రతికూల వాతావరణంతో జిల్లాలో ఖరీఫ్ సీజన్ సాగు ముందుకు సాగడం లేదు. సాధారణంగా ఈ సీజన్‌లో 77,475 హెక్టార్లలో వివిధ రకాల పంటలు వేస్తారు. అందులో ఉద్యాన శాఖ పరిధిలోని మిర్చి, కూరగాయలు, పశుగ్రాసం ఇతరత్రా పంటలు పోను వ్యవసాయశాఖ పరిధిలో 77,475 హెక్టార్లలో పంటలు సాగవుతాయని వ్యవసాయ మిగతా 2పేజీలో

### కురవని సాధారణ వర్షపాతం

ఎండలు మండే రోహిణి కార్తెలో జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిసి అనంతరం ఎండలు మండిపోతున్నాయి. మేలో కురిసిన వర్షానికి సాగుకు ఉత్సాహంగా సిద్ధమైన రైతులు భూములను సిద్ధం చేశారు. ఆ తర్వాత జూన్‌లో వర్షాభావ వాతావరణం నెలకొంది. ఆ నెలలో 68.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా కేవలం 21.8 మిల్లీ మీటర్లు మాత్రమే నమోదైంది. అలాగే జూలై నెలలో 96.7 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా కేవలం 50 శాతం వర్షపాతం మాత్రమే కురిసింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన జూన్ 1 నుంచి నేటి వరకు 182.3 మిల్లీమీటర్ల వర్షపాతం జిల్లాలో నమోదు కావాల్సి ఉండగా నేటికీ 82.2 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైంది. 54.4 శాతం లోటు వర్షపాతం నమోదైంది. అది కూడా పంటల సాగుకు ఉపకరించలేదు. దీంతో అదును దాటిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే జిల్లాలోని అత్యధిక ప్రాంతాల్లో వాతావరణం మేఘావృతంగా కనిపిస్తున్నప్పటికీ చెప్పుకోతగ్గ వాన జాడ కరువైంది.

## ముఖ్యమంత్రిని కలిసిన హజ్ కమిటీ చైర్మెన్, డైరెక్టర్లు

6లో

## అస్తవ్యస్తంగా అంగన్‌వాడి విధులు

7లో

## జెడ్పిటిసి ఎన్నికల ప్రచారంపై పోలీస్ శాఖ 'డ్రోన్'లతో నిఘా

8లో

## పకడ్బందీగా... జడ్పీటీసీ ఉప ఎన్నికలు



2లో

## ఎన్నిక వేళా మండల ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే సహించము



2లో

## వైకాపా నాయకుడిపై దాడి



2లో

# సీఎం హామీలకు.. త్వరలోనే కార్యరూపం..!



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు మండలంలోని గూడెం చెరువు గ్రామంలోని పలు కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి.. ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబందిత అధికారులతో కలిసి తక్షణ చర్యలు చేపట్టారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ లోనెక్ బోర్డు మీటింగ్ హాలులో.. గూడెంచెరువు గ్రామంలో కుటుంబాలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణపై సంబందిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పీ4 ఫౌండేషన్ కార్యక్రమానికి మరింత బలం చేకూరేలా.. రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యక్షంగా అందిన వినతుల పట్ల జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తక్షణమే స్పందించించారు. కొంతమంది అర్జీదారులకు పరిష్కార నివేదికను అందివ్వగా.. మరి కొందరు బంగారు కుటుంబాలకు మార్గదర్శుల ద్వారా అందాల్సిన సహాయాన్ని సత్వరమే అందించేందుకు కార్యాచరణ మొదలెట్టారు. ఈనెల 1వ తేదీన జమ్మలమడుగులోని గూడెం చెరువు గ్రామంలో ఇంటింటికి వెళ్లి నేరుగా లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసిన సందర్భంలో.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పలువురు వారి అవసరాలను, సమస్యలను అర్జీల ద్వారా నేరుగా అందజేశారు. కుటుంబాలు కోరిన విధంగా ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సత్వరమే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్‌కు తెలపడంతో.. అందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆ కుటుంబ సభ్యులు చేసిన అభ్యర్థనలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పి4 పథకం కింద ఆయా బంగారు కుటుంబాలకు అందవలసిన అవసరాలను దృష్టిలో ఉంచుకొని వాళ్లకు కావాల్సిన అవసరాలను త్వరితగతిన తీర్చేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జమామలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, డిఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, బీసీ కార్పోరేషన్ ఈడీ జయసింహ, సీపీవో హజరతయ్య, సోషల వెల్ఫర్ డిడి సరస్వతి, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డు సమస్యలపై మున్సిపల్ అధికారులతో పర్యటించిన ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష 13వ వార్డు సమస్యలపై మున్సిపల్ అధికారులతో పర్యటించారు. మంగళవారం స్థానిక శివాలయం కూడలి వద్ద నుండి కశెట్టి హైస్కూల్ వరకు పర్యటించి వార్డులోని సమస్యలు త్వరితగతిన పరిష్కరించి అవి పునరావృతం కాకుండా చూడాలని ఆయన అధికారులను కోరారు. మున్సిపల్ అధికారులు అయిన ఎంఈ, డిఈ, ఏఈ, టౌన్ ప్లానింగ్ అధికారి, శానిటేషన్ సిబ్బంది అలాగే సచివాలయ సెక్రటరీలతో తన వార్డు నందు పర్యటించి, స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని, మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, ఎప్పటికప్పుడు మురుగు కాలువలలో పేరుకుపోయిన సిల్ట్ తీసివేయాలని, రానున్న వర్షాకాలం నేపథ్యంలో వార్డు మరియు పట్టణంలో వ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని, అలాగే మైదుకూరు రోడ్డు నందు నూతనంగా నిర్మించిన ప్లాట్ఫార్మ్ వద్ద పాత్ హోల్స్ ఏర్పాటుచేసి అందులోని చెత్తను తీయాలని, వర్షపునీరు రోడ్లపై నిలవకుండా చేయాలని అందుకు తగిన ప్రణాళిక రచించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు. సున్నంబట్టి వీధిలోని దశాబ్దాలుగా ఉన్న సమస్యను 90% పూర్తి చేశామని మిగితా పని కూడా పూర్తి చేస్తే అక్కడి ప్రజలు ప్రశాంతంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సాగుకు ప్రతికూలం

(మొదటి పేజీ తరువాయి)

శాఖ అంచనా వేస్తోంది. సీజన్ ప్రారంభమై మూడవ నెల గడుస్తున్నా కేవలం 9 వేల హెక్టార్లలో మాత్రమే పంటలు సాగయ్యాయి. అంటే వ్యవసాయ శాఖ పరిధిలో ఉండే ఖరీఫ్ సాధారణ విస్తీర్ణంలో కనీసం 15 శాతం కూడా ఈ రెండు నెల్లో విత్తనం పడలేదు. ప్రస్తుతం పెరిగిన ఎండలు, బెట్ట వాతావరణంతో వేసిన పైర్లు కూడా వాడుముఖం పడుతున్నాయి. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో ప్రధాన పంటలుగా కంది, వరి, పత్తి, సజ్జ వేస్తారు. ఇందులో 16 వందల హెక్టార్లలో వరి, 717 హెక్టార్లలో మొక్కజోన్న, 900 హెక్టార్లలో మినుము, 902 హెక్టార్లలో వేరుశనగ, 70 హెక్టార్లలో పొద్దుతిరుగుడు, 358 హెక్టార్లలో సజ్జ, 30 హెక్టార్లలో సోయాబీన్, 2658 హెక్టార్లలో పత్తి, 16 హెక్టార్లలో చెరకు ఇలా జిల్లావ్యాప్తంగా 9 వేల హెక్టార్లలో వివిధ ఆరుతడి పంటలు సాగయ్యాయి. జిల్లాలోని మెట్టప్రాంతంలో పంటలు అత్యధిక భాగం వర్షంపై ఆధారపడి సాగవుతున్నాయి. అక్కడక్కడ బోర్లు, బావులపై ఆధారపడి సాగు చేస్తారు. దీన్ని బట్టి చూస్తే సాగు లక్ష్యాన్ని చేరుకోవడం అధికారులకు ఈ ఏడాది కూడా తలకుమించిన భారమే. మరోవైపు శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వచ్చి చేరడంతో కేసీ కాల్వకు త్వరితగతిన నీటిని విడుదల చేయాలని ఆయకట్టు రైతాంగం కోరుతోంది. అయితే ప్రభుత్వం నుంచి స్పందన లేదు. కేసీ నీటిపై జిల్లాలోని మైదుకూరు, ప్రొద్దుటూరు, కడప నియోజక వర్గాల్లో 90 వేల ఎకరాల్లో వరి సాగవుతుంది. ఇప్పటికే నీరు విడుదల కావడంతో కెనాల్ కింద వ్యవసాయ పనులను ముమ్మరం చేశారు. ఏదిఏమైనప్పటికీ సకాలంలో వర్షాలు కురవకపోవడంతో రైతుల్లో ఆందోళన కనిపిస్తోంది. ఈ ఏడాది ఖరీఫ్ పంటల సాగుకు వాతావరణం అనుకూలించలేదు. నిజానికి ఈ సమయానికి ప్రధాన పంటలైన మినుము, వేరుశనగ, కంది, పత్తి సగం విస్తీర్ణంలో వేసి మిగిలిన దానిలో ముమ్మరంగా విత్తనం వేస్తుంటారు. కానీ ప్రస్తుతం నెలకొన్న వాతావరణం, పెరిగిన ఎండల తీవ్రతతో చాలాచోట్ల మినుము, వేరుశనగ వాడుముఖం పట్టింది. వాస్తవానికి ఈ ఏడాది ఖరీఫ్‌కు తొలుత పూర్తి సానుకూల పరిస్థితి నెలకొంది. కానీ తరువాత పరిస్థితులు మారిపోతున్నాయి.

**40 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు**

మూడు నాలుగు రోజులుగా జిల్లాలోని అత్యధిక ప్రాంతాల్లో 37 నుంచి 40 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మంగళవారం కూడా అలాంటి పరిస్థితే నెలకొంది. దీంతో ఇప్పటికే వేసిన మినుము, వేరుశనగ వంటి పంటలు వాడుముఖం పడుతున్నాయి. మరికొద్ది రోజులు ఇదే పరిస్థితులు కొనసాగితే రైతులు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. ప్రత్యామ్నాయ పంటలకు సిద్ధం కావాలని ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచిస్తున్నారు. ఏదిఏమైనప్పటికీ ఖరీఫ్ ఆశానిరాశల మధ్య సాగుతోంది.

# పకడ్బందీగా జడ్పీటీసీ ఉప ఎన్నికలు

**పులివెందుల జడ్పీటీసీ స్థానానికి 11 నామినేషన్లు, ఒంటిమిట్ట స్థానానికి 11 నామినేషన్లతో తుది జాబిత**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ : పులివెందుల ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని బోర్డ్ రూమ్ హాల్ నందు పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, ఎస్పీ అశోక్ కుమార్ లతో కలసి జెడ్పీ సీఈవో, ఆర్వోలు, ఏఆర్వోలు నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జడ్పీటీసీ ఉప ఎన్నికలను పకడ్బందీగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ స్టేషన్ల మౌలిక వసతులు,మాన్ పవర్, ట్రైనింగ్ ప్రోగ్రామ్స్, సెక్యూరిటీ ఏర్పాట్లు, జిల్లా చెక్ పోస్టులు, కమ్యూనికేషన్ ప్లాన్స్, పోలింగ్ అధికారులు, పోలింగ్ రూట్స్, వెహికల్ రిక్వైర్మెంట్స్, పోలీస్ ఫోర్స్, చెక్ లిస్ట్,మెటీరియల్,స్వస్తిక్ గుర్తులు తదితర అంశాల కార్యాచరణపై.. అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలింగ్ స్టేషన్ల వద్ద వెబ్ కాస్టింగ్,మొబైల్ కనెక్టివిటీ వంటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ మండలాల పరిధిలోని సెల్సిటివ్, క్రిటికల్, వల్నరబిలిటీ పోలీస్ స్టేషన్ల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే జడ్పిటిసి ఉప ఎన్నికలకు సంబంధించి నోడల్ అధికారులకు విధులను కేటాయించడం జరిగిందన్నారు.అన్ని పోలింగ్ స్టేషను పరిశీలించాలన్నారు.ఎంసీసీ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధాలను పక్కగా అమలు చేయాలన్నారు. బ్యాలెట్ బాక్సులు,మెటీరియల్ ట్రాన్స్పోర్ట్ పక్కగా నిర్వహించాలన్నారు.వెబ్ కాస్టింగ్ నిర్వహణ బాధ్యత గా చేయాలన్నారు. వృద్ధులకు ర్యాంప్‌లు, వికలాంగులకు వీల్ చైర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు ఆగస్టు 6 న నలుగురు రిసోర్స్ పర్సన్స్‌తో ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని తెలిపారు. త్రాగునీరు,భోజన ఏర్పాట్లు పక్కగా ఏర్పాటు చేయాలన్నారు.ఉప ఎన్నికలు జరిగే మండలాల పరిధిలో ఎఫెస్టీ,ఎస్టీలు,ఫ్లైయింగ్ స్క్వార్డ్ లు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు.

**పులివెందులకు 11 నామినేషన్లు..**

పులివెందుల స్థానానికి సంబంధించి 12 నామినేషన్లు, ఒంటిమిట్ట స్థానానికి సంబంధించి 21 నామినేషన్లు రాగా ఆగస్టు 5వ తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోపు నామినేషన్ల ఉపసంహరణ తరువాత పులివెందుల స్థానానికి సంబంధించి 11 నామినేషన్లు, ఒంటిమిట్ట స్థానానికి సంబంధించి 11 నామినేషన్లతో తుది జాబితా వెల్లడైందన్నారు.

**ఎన్నికలకు భారీ భద్రత: జిల్లా ఎస్పీ**

ఎస్పీ మాట్లాడుతూ....జిల్లా పరిధిలో 12 చెక్ పోస్టు, సెన్సీటివ్, క్రిటికల్, వల్నరబిలిటీ పోలీస్ స్టేషన్ల వద్ద గట్టి బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇంటింటి కాంపెయిన్‌లో బాగంగా ఆర్మర్డ్ ఫోర్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నైట్ పెట్రోలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, పులివెందుల ఏఆర్ఓ కృష్ణమూర్తి, ఒంటిమిట్ట ఏఆర్ఓ సుజాతమ్మ, నోడల్ అధికారులు, తహసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నిక వేళా మండల ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తే సహించము

**నా సతీమణి లతా రెడ్డికి సైకిల్ గుర్తు ఓటు వేసి గెలిపించండి - పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి**

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల జడ్పీటీసీ ఉప ఎన్నిక వేళా మండల ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తే సహించబోము అని, నా సతీమణి జడ్పిటిసి ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీటెక్ రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం పులివెందుల మండల పరిధిలోని నలుపు రెడ్డి పల్లి గ్రామంలో నిర్వహించిన జడ్పిటిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో బీటెక్ రవి అధ్యక్షతన కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, తదితర టిడిపి ప్రముఖుల ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ పులివెందుల ప్రజలు ఎలాగూ నాకే ఓటు వేస్తారు అనే ఉద్దేశ్యంతో పులివెందుల ప్రజలను కట్టు బానిసలుగా చూశాడు. ఈ ప్రాంత ప్రజల సమస్యలను గాలికి వదిలేశాడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంది. ఈ జడ్పీటీసీ ఉప ఎన్నిక కోడ్ తర్వాత ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం ఎన్నిక కోడ్ ముగిసిన తర్వాత నష్టపరిహారం ప్రతి రైతుకు చెల్లిస్తాం అని సీఎం చంద్రబాబు చెప్పారు ,మీకు ఏ సమస్య వచ్చిన అండగా ఉంటాం మీకు అండగా ఉండేందుకె మా ఫ్యామిలీ నుంచి నా సతీమణి మారెడ్డి లతా రెడ్డి ని నిలబెట్టడం జరిగింది.మీకు ఎల్లా వేళా అండగా ఉంటాం. మీ అమూల్యమైన ఓటును ఈ నెల 12-08-



2025 నాడు సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రముఖులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచితంగా పరీక్షలు పరికరాలు నమోదు




**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** మండలములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నందు ఏఎల్ఐసీఓ సంస్థ వారి సౌజన్యముతో దివ్యాంగులకు ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ఎంపీడీవో వెంకటరమణయ్య ఎంఈఓ శివప్రసాద్ ముఖ్య అతిధులు పాల్గొని ప్రారంభించారు. ఇందులో మండలములోని దివ్యాంగులకు ఉచితముగా పరీక్ష నిర్వహించి వారికి కావలసిన పరికరములను నమోదు చెసుకోవడము జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో మండల విద్యాధికారి, యర్రగుంట్ల మండలము, వైద్యులు , సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలీస్ కానిస్టేబుల్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ



కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : ఇటీవల ఎంపికైన స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల (ఎస్.సి.టి.పి.సి)కు త్వరలో శిక్షణ ప్రారంభం కానున్న నేపథ్యంలో నగర శివార్లలోని జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని (డి.టి.సి) మంగళవారం జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ సందర్శించారు. అనంతరం డి.టి.సి చుట్టూ వున్న పరిసర ప్రాంతాలు, మౌలిక వసతులు, బ్యారక్ లు, కిచెన్, జిమ్, తరగతి గదులు, పరేడ్ గ్రౌండ్ ను పోలీస్ అధికారులతో కలసి పరిశీలించి, శిక్షణ నిమిత్తం అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, డిటీసీలో చేపట్టవలసిన మరమ్మత్తు పనులను చేపట్టాలని జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు పలు సూచనలు అందించారు. అనంతరం, శిక్షణార్థులకు శారీరక శిక్షణ, పరేడ్ ప్రాక్టీస్ మరియు ఇతర శిక్షణ కార్యక్రమాలకు ఉపయోగపడే మైదానాలను పరిశీలించారు. క్లాస్ రూమ్స్, రన్నింగ్ ట్రాక్, పరేడ్ గ్రౌండ్స్, డ్రిల్ ఏరియా మరియు బాటిల్ అబ్స్టాకల్స్ ను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. అలాగే శిక్షణ కేంద్రంలో వసతి సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, మౌలిక వసతుల ఏర్పాటు కు ప్రత్యేక శ్రద్ధ అవసరమని అన్నారు, అలాగే వర్షపు నీరు బయటకు పోవుటకు ఏర్పాట్లు చేయాలని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీం, డి.టి.సి ఇన్స్పెక్టర్ ఎస్.వినయ్ కుమార్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు,

## స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి




**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర పిలుపు మేరకు మైదుకూరు విద్యుత్తు కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం డి.ఈ.ఈ జి. శ్రీకాంత్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు, లోకేష్,పవన్ కళ్యాణ్ మరికొంతమంది కూటమి నాయకులు స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండని ఆరోజు ప్రజలకు పిలుపునివ్వడం జరిగిందని, మాట తప్పితే ఇప్పుడు మేము పగలగొడతామని కావున స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని, ఇప్పటికే అక్కడక్కడ బిగించారని వాటి స్థానంలో పాత మీటర్లనే బిగించాలన్నారు, చంద్రబాబు నాయుడు ఈ సంవత్సర కాలంలో 15 వేల కోట్ల పైబడి విద్యుత్ ఛార్జీల పెంపు రూపంలో ప్రజలపై భారం మోపాడని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము అధికారంలోకి వస్తే ఎటువంటి విద్యుత్ ఛార్జీలు పెంచమన్న చంద్రబాబు మాట నిలుపుకోవాలంటే పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని, రకరకాల చార్జీల రూపంలో ప్రజలపై అమితమైన విద్యుత్ చార్జీల భారం మోపుతున్నారని వాటినన్నిటిని వెంటనే రద్దు చేయాలని కోరారు. స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపని పక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. శ్రీరాములు, నియోజకవర్గ కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, ఎస్సీ సంక్షేమ సంఘం నాయకులు కే. ఎం.విలియం, మాల మహానాడు నాయకులు యు.కుమార్, టి.చిట్టి బాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు కె. భాస్కర్, ఎస్సీ సంక్షేమ సంఘం నాయకులు ఎం. కనకరాజు, నీలాపురం సుధాకర్, సిపిఐ మైదుకూరు పట్టణ కార్యదర్శి డి. సుబ్బరాయుడు, దువ్వూరు మండల కన్వీనర్ జి. రవి, ఖాజీపేట మండల నాయకులు జి. లక్ష్మయ్య, సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు బి. పీరయ్య, పి. శంకర్, తదితరులు పాల్గొన్నారు.

### కీర్తి శేషులు భజన

## పుల్లయ్యకు నివాళి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కడప జిల్లా వాసి భజన పుల్లయ్య మరణం బాధాకరమని డాక్టర్. మూలె రామముని రెడ్డి తెలిపారు. భజన కళా పిపాసిగా ప్రజల్లో అత్యంత ఆదరణ పొందిన చెక్క భజన పుల్లయ్య కళలో జీవించి కళా ప్రదర్శనలోనే మరణించాడన్నారు. చెక్క భజన రామయ్య, లక్షమయ్య ఒకప్పుడు జిల్లా ప్రసిద్ధులని, పుల్లయ్య వారి తర్వాత అంతటివాడన్నారు. ఆయన కుటుంబాన్ని దేవుడు ఆయురారోగ్యాలతో చూడాలని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.

## అకాల వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోండి

### ముఖ్యమంత్రికి వినతిని అందించిన వెంకట్రామిరెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** 2024-25 సంవత్సరంలో అకాల వర్షం కారణంగా అరటి పంట రైతాంగానికి నష్టం జరిగిందని వారికి నష్టపరిహారం అందించి ఆదుకోవాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పులివెందుల టిడిపి అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి వినతి పత్రాన్ని అందించారు. మంగళవారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో పలువురు పులివెందుల నాయకులు చంద్రబాబు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు అనంతరం 2024-25 సంవత్సరంలో ఎర్రబల్లి రెవెన్యూ పరిధిలోని ఎర్రబల్లె పంచాయితీలో అకాల వర్షం, గాలివాన కు సుమారు 233.75 హెక్టార్లలో వారిని అన్ని విధాల ఆదుకునే ప్రయత్నం చేయాలని అదేవిధంగా 2019-24 సంవత్సరంలో పులివెందుల అసెంబ్లీ పరిధిలోని అందరి రైతులకు డ్రిప్పు పరికరాలు అందకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడ్డారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగానికి డిప్పు పరికరాలు సకాలంలో అందించి ఆదుకున్నందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన అక్రిడేషన్లు మంజూరు చేయాలి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** విలేకరులకు నూతన అక్రిడేషన్లు మంజూరు చేయాలని ప్రొద్దుటూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు కోరారు. మంగళవారం వారు ఈ విషయమై స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ సుదర్శన్ కు వినతి పత్రం సమర్పించారు. పాత అక్రిడేషన్ల గడువును పొడిగించుకుంటూ పోతున్నారని, కొత్తగా ఇవ్వడం లేదని వారు తెలిపారు. దీనివల్ల కొత్తవారికి అక్రిడేషన్లు రావడం లేదన్నారు. అక్రిడేషన్లు లేనందున ప్రభుత్వ సమాచారం మీడియా ప్రతినిధులకు రావడం లేదన్నారు.

## సమృద్ధిగా వర్షాలు కురవాలని బరకల్ల గంగమ్మకు బోనాలు



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** అరకుర వర్షాలతో రైతులు ఖరీఫ్ పంటలు సాగు చేయలేకపోతున్నారు సమృద్ధిగా వర్షాలు కురవాలని మంగళవారం వెంగళాయపల్లె గ్రామ సమీపంలోని గ్రామదేవత బరకల్ల గంగమ్మకు తప్పెట్లు మేళతాళాలతో మహిళలుబోనాలు ప్రత్యేక పూజలుఅన్నదానాలు భజన సంకీర్తనలు పెద్ద ఎత్తున నిర్వహించారు భక్తితో గ్రామదేవతలకు బోనాలు సమర్పించి పూజలు నిర్వహించడం వల్ల అనుకున్న మేర వర్షాలుకురుస్తాయని రైతుల నమ్మకం గత సోమవారం సాయంత్రం వర్షం కోసం ఇదే గ్రామంలో కప్పను ఊరేగించారు ఈ ప్రాంతంలో సరైన వర్షాలు లేకపోవడంతో రైతులు పంటలు సాగు చేయలేని పరిస్థితి నెలకొంది అడపాదడపా వర్షానికి కొంతమేర పత్తి పంట సాగుచేశారు.

# వాట్సాప్ ద్వారా 200 రకాల ప్రభుత్వ సేవలు

**- ఒక్క మెసేజ్‌తో ధ్రువీకరణ పత్రాలు - పంచాయతీ కార్యదర్శులు సత్యవాణి, వెంకటేశ్వర్లు, సంధ్య**

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** 200 రకాల ప్రభుత్వ సేవలను వాట్సప్ ద్వారా ప్రజలు పొందవచ్చునని పంచాయతీ కార్యదర్శులు సత్యవాణి , వెంకటేశ్వర్లు, సంధ్యలు పేర్కొన్నారు. భారతదేశంలో ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టని విధంగా ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్‌లు 200 రకాల ప్రభుత్వ సేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నారని ఈ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని వారికి కావలసిన ధ్రువీకరణ పత్రాలతో పాటు విద్యుత్ కరెంటు - బిల్లులు ఆర్టీసీ బస్సు టికెట్లు తీసుకునేందుకు అరచేతిలో ఉన్నటువంటి స్మార్ట్ - ఫోన్ ద్వారా మెసేజ్ చేసి సులభంగా పొందవచ్చునని పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది ద్వారా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన వాట్సాప్ సేవలపై ప్రత్యేక ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన దువ్వూరులో సంజీవరెడ్డి పల్లె, దువ్వూరు 1, 2 గ్రామ కార్యదర్శులు సత్యవాణి, వెంకటేశ్వర్లు, సంధ్యాల ఆధ్వర్యంలో నిర్వహించిన వాట్సాప్ గవర్నెన్స్ ర్యాలీ ప్రజలకు వాట్అప్ సేవలపై - అవగాహన కల్పించారు. ప్రజల చేతిలో ప్రభుత్వం అనే నినాదంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు ఈ వాట్సాప్ సేవలను ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చారని చెప్పారు. గతంలో వివిధ ధృవీకరణ పత్రాల - కోసం, వివిధ బిల్లుల చెల్లింపులు కోసం, విద్యార్థుల పరీక్ష ఫలితాల కోసం - విద్యార్థులు ప్రజలు కార్యాలయాలు. నెట్ సెంటర్ల చుట్టూ రోజుల తరబడి - తిరిగే వారని ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం నుంచి అమలయ్యే పథకాల సేవలను ఇంటిలో నుంచి వారి వాట్సాప్ ద్వారా 9552300009 సెల్ నెంబర్ కు హాయ్ అని మెసేజ్ చేస్తే సేవలన్నీ వినియోగించుకోవచ్చునని ధ్రువీకరణ పత్రాలను కూడా పొందవచ్చునని బిల్లులు కూడా చెల్లింపు చేసుకో వచ్చునని చెప్పారు. కావున ప్రతి ఒక్కరూ వారి చేతిలో ఉన్నటువంటి స్మార్ట్ ఫోన్లో ప్రభుత్వ వాట్సాప్ సేవల కోసం మన మిత్ర వాట్సాప్ నెంబర్ ను సేవ్ చేసుకుని సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విలేజ్ వ్యవసాయ అసిస్టెంట్ రామ్ చరణ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ రమాదేవి, మల్లికార్జున, మహిళా పోలీస్ నజీమున్, డిజిటల్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు




NAME CHANGE

BANDEREVU MADAR VALLI S/o, BANDEREVU RAJA SAAB, Residing at 7/89, Chinnakampalli, Kadapa, YSR Kadapa District, A.P. and his name changed to BANDEREVU MADAR VALLI S/o, BANDEREVU RAJA SAAB, (New Name) Previously called SHAIK KHADER VALI S/o. SHAIK HUSSAN SAB (Old Name)

# దేశానికే ఆదర్శంగా పీ4

## వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పీ4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, అదే కాంక్షతో జిల్లాలో కూడా అమలు చర్యలు పటిష్టం చేయాలని చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో పీ4 పై వీడియో కాన్ఫరెన్సు ద్వారా.. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతి నిధులు, అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్.డా. శ్రీధర్ చెరుకూరి, జేసీ అదితిసింగ్, సంబందిత అధికారులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి వీసీ ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆదేశాలా మేరకు జిల్లాలో ఈ నెల 19వ తేదీ నుంచి పీ4 అమలు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకు జిల్లాలో పేదరిక నిర్మూలనకు చేపడుతున్న పీ4 లక్ష్యాన్ని 2029 నాటికి సాకారం చేసేలా జిల్లాలో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. "పేదరిక నిర్మూలనలో భాగంగానే పీ4 కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని.. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యమన్నారు. సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ప్రధాన ఉద్దేశంతో మార్గదర్శుల నుంచి అందే చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుందన్నారు. అదే స్ఫూర్తితోనే అవనిగడ్డ నియో జకవర్గానికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు



పల్లెకుంట హేమలత మార్గదర్శిగా మారి ఓ వృద్ధురాలిని ఆదుకుంటోందనే విషయాన్ని ఉదహరిస్తూ.. ఆ చిన్న సాయమే మార్గదర్శులకు గొప్ప స్ఫూర్తి అన్నారు. స్పందించే మనస్సు ఉంటే... పేదల్ని ఆదుకునేందుకు మానవత్వం చూపుతూ ముందుకు వస్తారన్నారు. డబ్బుతో పాటు.. సాయం చేసే వారు కూడా మార్గదర్శులే అని.. ఆ దిశగా మార్గ దర్శులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప, జమ్మలమడుగు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, డిఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్ర నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం క్రింద మంజూరైన చెక్కును మంగళ వారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ ఆఫీ సులో తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, ఉప్పర పల్లె పంచాయితీ బంక చిన్నాయపల్లె తెదేపా నాయకులు బంకా రామమోహన్ రెడ్డి చేతుల మీదు గా లబ్ధిదారుడు గొర్రె వెంకట సుబ్బమ్మ భర్త గొర్రె శ్రీనివాసులుకి అందజేశారు.

## ఎగువపల్లి గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఐదవ వార్షికోత్సవం



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని ఎగువపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారాముల గుడి విగ్రహ ప్రతిష్ట ఐదవ వార్షికోత్సవం సందర్భంగా ఆ గ్రామంలో ఒక పండగ వాతావరణం నెలకొంది. ఉదయం నుండి ఆ గ్రామంలో ఆ గ్రామంలో భక్తిశ్రద్ధలతో మహిళలు పిల్లలు పెద్దలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రంలో పాల్గొన్నారు. ఉదయం 10:30గంటల నుండి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ప్రారంభమై 12:30 గంటలకు కళ్యాణ మహోత్సవం ముగిసినది. ఉదయం, టిఫన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం నిర్వాహంచ్చినారు. అలాగే నెల్లూరు వారిచే కోలాట కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది. సాయంత్రం 4:30 గంటలకు గ్రామోత్సవం నిర్వహిం చారు. ఈ గ్రామోత్సవంలో ప్రతి ఇంటి వద్ద భక్తిశ్రద్ధలతో టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే కోలాట కార్యక్రమంలో మహిళలు, పెద్దలు, యూత్, పెద్ద ఎత్తున సందడి వాతావరణంగా నెలకొంది.

## ఈఎన్ఎసీటీఎస్ పైలెట్ ప్రాజెక్టు అమలుకు.. అవగాహనా ఒప్పందం!

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ : సాంకేతిక మద్దతు ద్వారా పోషకాహారం-వ్యవసాయ కన్వర్జెన్స్‌ను ప్రారంభించడం(ఈఎన్ఎసీటీఎస్) అనే కార్యక్రమాన్ని జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు గా అమలు చేసేందుకు జిల్లా పరిపాలన యంత్రాంగం, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాద్ ల మధ్య అవగాహనా ఒప్పందం జరిగింది. ఆ మేరకు మంగళవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో... జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి డిజిటల్ సైన్ చేసిన అవగాహనా ఒప్పంద పత్రాన్ని హైదరాబాద్ లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, బిబిపి అసోసియేట్ ప్రొఫెసర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అశ్విని ఛాత్రే కి సంబంధిత ప్రాజెక్ట్ ప్రతినిధి, అధికారుల సమక్షంలో సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బిల్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ ద్వారా సమకూర్చే నిధులతో.. సాంకేతిక మద్దతు ద్వారా పోషకాలు అధికంగా ఉండే ఆహార పదార్థాల లభ్యత, అందుబాటు మరియు పౌష్టిక సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఈఎన్ఎసీటీఎస్ (సాంకేతిక మద్దతు ద్వారా పోషకాహారం-వ్యవసాయ కన్వర్జెన్స్‌ను ప్రారంభించడం) అనే పైలెట్ ప్రాజెక్టు జిల్లాలో అమలు కానుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలోను, గర్భిణులు, బాలింతలకు అవసరమైన సంపూర్ణ పోషణకు అవసరమైన పోషక విలువలతో కూడిన ఆహార పంటల ఉత్పత్తిని పెంపొందించే దిశగా.. జిల్లాలో ఆయా శాఖలతో సమీకృంచి క్షేత్రస్థాయిలో.. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు, నగన్వాడీ కార్యకర్తలు తదితరులు.ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం అవుతారన్నారు. ఈఎన్ఎసీటీఎస్ లో రాపిడ్ రెస్పాన్స్ రీసెర్చ్ అనే ప్రత్యేక విభాగం ఉందని, ఇది జిల్లా స్థాయిలో వ్యవసాయం-పోషకాహార కలయికను తెలియజేయడానికి, ఆయా రంగాలకు మద్దతు ఇవ్వడానికి సకాలంలో,



డిమాండ్-ఆధారిత, స్థల-ఆధారిత పరిశోధనలను చేయడానికి రూపొందించబడిందన్నారు. అందుకు అనువుగా.. వ్యవసాయం-పోషకాహార విలువల పెంపుదల కోసం ప్రభావవంతమైన కార్యక్రమాలను రూపొందించడానికి, అందుకు తగిన వనరులను గుర్తించే ప్రాముఖ్యతను జిల్లా యంత్రాంగం గుర్తిస్తుందన్నారు. అందుకోసం స్వల్పకాలిక పరిశోధనను చేపట్టడానికి కార్యాచరణ, ఫలితాలు, విశ్లేషణ చేయడానికి ఈఎన్ఎసీటీఎస్ ప్రతినిధులకు సంబంధిత శాఖల అధికారులు పూర్తి సహకారం అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎన్ఎసీటీఎస్ ప్రాజెక్టు ప్రతినిధులు వైష్ణవి, స్మృతి, డిఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్ఓ మహేశ్వర కుమార్, ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యశాఖ, వ్యవసాయ, ఉద్యాన శాఖ, సీఎన్ఎఫ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంటల బీమాకు 14వరకు గడువు

### మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి




దువ్వూరు, మేజర్‌న్యూస్ : రైతులు ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలకు పంటల బీమా గడువు ఆగస్టు 14వ తేదీ వరకు ఉంటుందని మండల వ్యవ సాయ అధికారి అమర్నాథ్ రెడ్డి అన్నారు.మండలంలోని మీర్జాఖాన్ పల్లె గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి మాట్ల డుతూ గ్రామంలో ఎక్కువగా వరి పంట సాగు చేస్తారని నారుమడి దగ్గర నుండి పంటకోత వరకు తీసుకోవాల్సిన ఎరువుల యాజమాన్య పద్ధతుల గు రించి చెప్పడం జరిగింది. అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకం యొక్క అమౌంటు రైతుల యొక్క బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరి గిందని పేమెంట్ స్టేటస్ చెకింగ్ కోసం లింకును కూడా ఇవ్వడం జరిగిందని వివరించారు. అలాగే అన్నదాత సుఖీభవ అమౌంటు పడకపోవడానికి గల కార ణములను కూడా వివరించడం జరిగింది. క్రాప్ ఇన్సూరెన్స్ కి సంబంధించి ఉల్లి, జొన్న,మినుము, కంది, పసుపు పంటలకు ఇన్సూరెన్స్ నమోదు చేసుకు నేందుకు ఆగస్టు 14 వరకు గడువును పెంచడం జరిగిందన్నారు. ఆయా పంటలు సాగుచేసిన రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పంట నమోదు ప్రాముఖ్యతను రైతులకు వివరించడం జరిగింది. పంటలు సాగు చేసే ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విలేజ్ వ్యవసాయ అధికారి ఏలి గొండ్ల మిరియాం, ఆయిల్ ఫామ్ మధు,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవం



బ్రహ్మంగారిమఠం. మేజర్ న్యూస్: జగద్గురువు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠంలో నూతనంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో నేడు కన్నుల పండుగగా శ్రీ గోవింద మాంబా సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మాస కళ్యాణ మహోత్సవం జరుగునట్లు పిట్ పర్సన్ శంకర్ బాలాజీ ,మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర నలు మూల నుంచి భక్తులందరూ పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించి తరించాలని ఆయన కోరారు. ప్రథమ మాస కళ్యాణ మహోత్సవం సందర్భంగా దక్షిణ రాజా గోపురం పంచ కలశ ప్రతిష్టాపక కార్యక్రమం, గోపూజ, గర్భాలయం నుంచి కళ్యాణమూర్తుల ఊరేగింపు నూతన కళ్యాణ మండపం వరకు జరుగును. ఈ సందర్భంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం నూతన కళ్యాణమండపం విద్యుత్ దీపాలంకాలతో శోభాయానంగా వెలిగింది. వచ్చిన భక్తులకు సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం, చలువ పందిర్లు, పలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## రైతులు పొలం పిలుస్తోంది

### మండల వ్యవసాయ అధికారిని అరుణ

బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్ : రైతులు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని మెలుకువలు పాటించి ఆదాయంగా లబ్ధి పొందాలని బద్వేలు మండల వ్యవసాయ అధికారిని అరుణ తెలిపారు . బద్వేల్ మండలం లోని చెన్నంపల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం బద్వేల్ వ్యవసాయ అధికారి అరుణ ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ ఈ కార్యక్రమాన్ని బద్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈకార్యక్ర మంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి రైతు ఈ పంటలో ఆన్లైన్లో ద్వారా నమోదు చేసుకునేందుకు కార్యక్రమం మొదలైందని ఇప్పటికే 70 ఎక రాలు నమోదు చేయడం జరిగిందన్నారు ...ఈ సందర్భంగా వారు బద్వేల్ మం డల రైతులకు ఉద్దేశించి పంట నమోదు చేయించుకొని రైతుకు అన్నదాత సుఖీ భవ, ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే పంట నష్ట పరిహారం, పంట ఇన్సూరెన్స్ మరియు మద్దతు ధర లభించదని వారు తెలియజేశారు. పంట నమోదు కోసం రాజుపాలెం, వీరపల్లి,మరియు అనంతరాజు పురం క్లస్టర్ రైతు సేవ సిబ్బందికి పట్టాదార్ ఆధార్ అందించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.అలాగే ఏడిఏ గారు వివిధపథకాల గురించి వివరించారు మీకు ట్రాక్టర్ పనిముట్లు, పట్టలు, స్ప్రేయర్స్ కావాల్సిన వారు మీ రైతు సేవ కేంద్రం లలో పేర్లు నమోదు చేసుకుంటే వచ్చిన వెంటనే తెలియజేయడం జరుగుతుంది ఈ కార్యక్రమం లో ఎంపీఈఓ లు శిద్దారెడ్డి బిందురాని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

### యర్రగుంట్ల తాహసిల్దార్ శోభన్ బాబుకు వినతిపత్రం అందించిన ఏపీయూడబ్ల్యూజే

### యర్రగుంట్ల తాహసిల్దార్ కార్యాలయం వద్ద ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** జర్నలిస్టుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం తోడ్పాటు ఇవ్వాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు వల్లెపు శ్రీనివాసులు అన్నారు. మంగళవారం యర్రగుంట్ల తహశీల్దారు కార్యాలయం వద్ద ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జర్నలిస్టుల డిమాండ్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం తక్షణమే అక్రిడేషన్లు రెన్యువల్ చేయకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన అక్రిడేషన్లు మంజూరు చేయాలన్నారు. అంతేకాకుండా పాత్రికేయుల సంక్షేమానికి పెద్దపీట వేయాలని కోరారు. అనంతరం ఎర్రగుంట్ల తాహసిల్దార్ కార్యాలయంలో తహశీల్దారు శోభన్ బాబుకు వినతి పత్రాన్ని అందజేసి జర్నలిస్టుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తహశీల్దారు సానుకూలంగా స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల మండల



పాత్రికేయులు హబీబ్(ప్రజాశక్తి), నాగార్జున రెడ్డి( స్వతంత్ర టీవీ), లక్ష్మీనారాయణ( సాయింకాలం), జయంత్ (వార్తా), శివక్రిష్ణ( ఆంధ్ర డైరీ), డాక్టర్ నారాయణ (భరత్ సింహ) బాలాంజీ రెడ్డి(ఆంధ్ర పత్రిక) రఘురాం(మన ఊరు,మన పత్రిక), శ్రీనివాసులు (ది జర్నలిస్టు) లతో పాటు ఇతరులు పాల్గొన్నారు.

# తల్లిపాల ప్రాధాన్యత అవగాహన కార్యక్రమం

### పాల్గొన్న ఐ.సి.డి.ఎస్. సూపర్వైజర్ కల్పన




**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండలం తుమ్మలూరు పంచాయతీ తుమ్మలూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం లో భాగంగా తల్లులు, బాలింతలకు తల్లి పాలపై అవగాహన కార్యక్రమం కల్పించారు.. తల్లిపాల వలన కలిగే ప్రయోజనాలు చాలా ఉన్నాయని వారికి ప్రతి విషయంపై విపులీకరించి చెబుతూ అవగాహన కల్పించారు... ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు మరియు బాలింతలు, తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లి పాలు బిడ్డకు అత్యంత శ్రేష్టం

### ఐసీడీఎస్ సూపెర్వైజర్ గురమ్మ



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమని ఐసీడీఎస్ సూపెర్వైజర్ గురమ్మ అన్నారు.ఆగస్ట్ 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం చెన్నూరులోని సరస్వతి నగర్ అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు వచ్చే పసుపు పాలు బిడ్డకు తాపడం ఎంతో శ్రేయస్కరమన్నారు.తల్లి పాలు ఆ బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమన్నారు.తల్లిపాల ద్వారా బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు.అలాగే తల్లిపాలు తాగిన బిడ్డలకు దీర్ఘకాలికమైన జబ్బుల నుండి కాపాడుకో వచ్చున్నారు. తల్లులు తమ పిల్లలకు తల్లిపాలు తాపడం అదేవిధంగా ఏడు నెలలు తర్వాత ఆ బిడ్డకు అనుబంధ ఆహారం ఇస్తూ రెండు సంవత్సరాల పాటు పూర్తిగా తల్లిపాలు ఇవ్వటం వలన బిడ్డలు పూర్తి శ్రేష్టమైన ఆరోగ్యకరంగా ఉంటారని తెలిపారు.అలాగే ప్రతి నెల 5న వయసుకు తగిన బరువు లేని పిల్లలకు వయసుకు తగిన ఎత్తులేని పిల్లల తల్లిదండ్రులకు పిల్లల ఇవ్వాల్సిన ఆహారం పై అవగాహనా కల్పించారు.పిల్లలు పుట్టిన వెంటనే తప్పనిసరిగా వారికీ వ్యాధి నిరోధక టీకా వేయించుకోవాలన్నారు.బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లులు కొన్ని రకాలైన క్యాన్సర్ల బారిన పడకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ సంరక్షణ కార్యదర్శి సునంద, అంగన్వాడి కార్యకర్తలు, సహాయ కార్యకర్తలు,తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా కడప అంబేద్కర్ భవన్

### ఆర్పీఐ నేతలు అజయ్ ప్రసన్న, జవ్వాజి ఫణీంద్ర



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** కడప నగరం లోని వై. జంక్షన్ వద్ద ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భవన్ అధికారుల పర్య వేక్షణ కొరవడి అధ్వా న్నంగా తయారైందని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అతవాలే) సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ ఎన్.డి. అజయ్ ప్రసన్న,ఏపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవ్వాజి ఫణీంద్ర కుమార్ , రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ వై. రమేష్ బాబు లు అన్నారు.మంగళవారం శిథిలావస్థకు చేరిన స్థానిక కడప అంబేద్కర్ భవనాన్ని పరిశీలించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తమ జాతీయ కార్యనిర్వహక అధ్యక్షుడు డాక్టర్ ఎం వెంకట స్వామి ఆదేశాల మేరకు కడప జిల్లా పర్యటనకు రావడం జరిగిందని చెప్పారు ఇందులో భాగంగా కడప అంబేద్కర్ భవన సముదా యాన్ని సందర్శించాక దళితుల పట్ల, అంబేద్కర్ భవనం పట్ల అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.1995 లో అప్పటి జిల్లా కలెక్టర్ జయేష్ రంజన్ ఆద్వర్యం లో నాటి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కడియం శ్రీహరి, మహిళా మంత్రి సరస్వతి, నేటి ముఖ్య మంత్రి చంద్రబాబు చేతులు మీదుగా ప్రారంభించడం జరిగిందని చెప్పారు.నేడు ఈ భవనం పెచ్చులూడుతూ శిథిలావ స్థకు చేరి పడిపోయే స్థితిలో ఉందన్నారు.ఈ విషయం తమ జాతీయ కార్యనిర్వహక అధ్యక్షుడు డాక్టర్ ఎం వెంకట స్వామి, కేంద్ర మంత్రి రాందాస్ అతవాలే దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేస్తామన్నారు.కేంద్ర ప్రభుత్వంలో తమ పార్టీ భాగస్వామ్యం ఉందని, కాబట్టి కూటమి ప్రభుత్వం వెంటనే రూ.10 కోట్లు మంజూరు చేసి మూడు అంతస్తుల భవనాన్ని అధునా తన పద్ధతుల్లో నిర్మించాలని డిమాండ్ చేశారు .కింద దళిత సంఘాలకు రూములు , మధ్యలో సమావేశాలకు, ఫంక్షన్ లకు కమ్యూనిటీ హాలు,మూడవ అంతస్తులో అంబేద్కర్ పుస్తకాలు, సాహి త్యానికి సంబంధించి లైబ్రరీ,తమ వర్గానికి చెందిన విశ్రాంత ఐఏఎ స్, ఐపిఎస్ అధికా రులు కడప కు వచ్చినప్పు డు విడిది గృహాలు ఏర్పాటు చేయాలని కోరారు.వీరి వెంట కమలాపురం ఇన్చార్జి వేపరాల మధు ఉన్నారు.

# ఘనంగా తెల్లపాడు సచివాలయం సిబ్బంది వాట్సప్ ర్యాలీ




**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామ సచివాలయం నందు, మంగళవారం ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శి, యన్.కాశయ్య మాట్లాడుతూ సచివాలయ, సీబ్బంది గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరూ వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీ ఆర్ వో చిన్నయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు యువత అభిమానులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించండి తాసిల్దార్‌కు వినతి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** ఏ.పీ.యూ. డబ్ల్యూ.జె. ఆధ్వర్యంలో జర్నలిస్టు సమస్యలపై ప్రభు త్వానికి విన్నవిస్తూ కలసపాడు మండల తాసిల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న ప్రింట్ , మీడియా సభ్యులు ఆంధ్ర ప్రభ సూర కృష్ణారెడ్డి , ఆంధ్రజ్యోతి ప్రసాద్ రెడ్డి ,సాక్షి నారాయ ణరెడ్డి, సూర్య ఓసూరి రాజు, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా విలేకరులు ఎదుర్కొంటున్న విషయాలపై డిమాండ్ చేశారు నిరసన కార్యక్రమం అనంతరం వర్కింగ్ జర్నలిస్టులకు వెంటనే ఆక్రిడేషన్ మంజూరు చేయడం సహా పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. పలుడిమాండ్లతో తాసిల్దార్ మధురవాణికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రభ సురా రామకృష్ణారెడ్డి, ఆంధ్ర జ్యోతి ప్రసాద్ రెడ్డి, సాక్షి నారాయణరెడ్డి, సూర్య ఓసూరిరాజు,తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా జడ్పిటిసి స్థానం భారీ మెజారిటీతో గెలవబోతోంది

### జెడ్పిటిసి ఎన్నికల్లో విజయం తప్పకుండా సాధిస్తాము - వైయస్సార్సీపి జిల్లా కార్యదర్శి నీలవర్ధన్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల ఈనెల 12వ తారీకు జరగబోవు జడ్పిటిసి ఎన్నికలలో వైస్సార్సీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవబోతున్నారని జిల్లా కార్యదర్శి సాకం నీలవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన పత్రికాముఖంగా మాట్లాడుతూ సోమవారం వైకాపా నాయకుల ఆధ్వర్యంలో ప్రచారం లో భాగంగా అచ్చివెల్లి, ఏరిపల్లి గ్రామాలలో ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యటించగా ఆ గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందని, ప్రజల నోటి నుంచి కూటమి ప్రభుత్వం మాకు ఏమి చేయలేదని, జగన్ ప్రభుత్వం లో మాకు అన్ని పథకాలు అందేవి ఇప్పుడు ఏమి ఇవ్వకున్న అన్ని చేసేసాము ఇచ్చేసాము అని చెబుతున్నారని, మహిళలకు 1500 ఇస్తామన్నారు, ఉచిత బస్ అన్నారు, ఉచిత ఇసుక అన్నారు,ఉచిత గ్యాస్ అన్నారు అది కొంత మంది కే సరిచేసారు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 ఇస్తామన్నారు, రైతులకు పంట నష్టపోతే ఇన్సూరెన్స్ ఇస్తామని చెప్పి ఇవ్వలేదు,వాలంటీర్ ను తొలగించారు. కరెంట్ చార్జీలు పెంచబోమని పెంచారు ఇలా ఎన్నో చెప్పి ఏమి చేయలేదు.పులివెందులలో ఈ జడ్పీటీసీ ఎన్నికలలో వైస్సార్సీపీ కి ఓటు వేసి ఈ కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెబుతాము పులివెందుల ప్రజలు హెచ్చరిం చారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పులివెందుల అభివృద్ధి కుంటు పడింది.వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి తెచ్చిన మెడికల్ కాలేజీ గాలికి వదిలేసారు, పులివె ందుల అభివృద్ధి ఒక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం గతం లో పులివెందుల మండ లంలో దాదాపు పది వేల పైన ఓట్లు ఉంటే 8500 ఓట్లు జనరల్ ఎలక్షన్లలో పోల య్యాయి. అందులో వైయస్సార్సీపి 6వేల ఓట్లు,టీడీపీ రెండు వేల ఓట్లు వచ్చాయి జరగబోయే జెడ్పిటిసి ఎన్నికల్లో విజయం తప్పకుండా సాధిస్తాము అని ధీమా వ్యక్తం చేశారు.



# ముఖ్యమంత్రిని కలిసిన హజ్ కమిటీ ఛైర్మెన్, డైరెక్టర్లు

## హజ్ హౌస్ పెండింగ్ పనులను పూర్తి చేయాలని సిఎమ్‌కు వినతి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** విజయవాడలోని సెక్రెటరీయేట్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా.చంద్రబాబునాయుడు ని హజ్ కమిటీ చైర్మన్ హస్సన్ భాషా, హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ భాషా మరియు మెంబర్లు గౌరవప్రదంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా హజ్ కమిటీ సభ్యులు కడప హజ్ హౌస్ పెండింగ్ పనులను పూర్తి చేయవలసిందిగా అలాగే విజయవాడ నందు కూడా ముస్లిం మైనార్టీ లకు కొరకు ఒక నూతన హజ్ హౌస్ నిర్మించవల్సిందిగా చంద్రబాబు ని కోరగా బాబు సానుకూలంగా స్పందిస్తూ అతి త్వరలో పనులన్నీ పూర్తి చేస్తానని అలాగే ముస్లిం మైనర్టీల పట్ల నా ప్రత్యేక దృష్టి ఎల్లపుడు ఉంటుందని చెప్పారు.అలాగే గడిచిన, గడుస్తున్న 2025 సంవత్సరం వరకు హజ్ యాత్ర కు వెళ్లే యత్రికులు ఇతర రాష్ట్ర ల ఎయిర్పోర్ట్ నుండి వెళ్లే వారు.2026 నుండి హజ్ యాత్ర కు వెళ్ళుటకు మన ఆంధ్రప్రదేశ్ విజయవాడ ఎయిర్పోర్ట్ నుండి వెళ్ళుటకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, విమాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడుకి, మైనార్టీ మినిష్టర్ ఫారుక్ కి, ప్రభుత్వ మైనార్టీ సలహాదారులు షరీఫ్ కి, హజ్ కమిటీ ఛైర్మెన్ హస్సన్ భాషా కి హజ్ కమిటీ బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హజ్ యాత్ర ను విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండి వెళ్లే వారికి ఆంధ్రప్రదేశ్



ప్రభుత్వం లక్ష రూపాయిలు ఆర్థిక సహాయాన్ని అందిచడం పట్ల మైనార్టీ సోదరులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు సీఎం గారితో చెప్పడం జరిగింది.అందుకు చంద్రబాబు గారు మాట్లాడుతూ 2025 లో హజ్ యాత్రకు వెళ్లిన హాజీల పట్ల ప్రత్యేక చొరవ తీసుకొని వారి సౌకర్యల ఏర్పాట్లను చూసుకొని హజ్ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసినటువంటి హజ్ కమిటీ ఛైర్మెన్, హజ్ కమిటీ మెంబర్లు మరియు హజ్ కమిటీ సభ్యుల పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసారు.

# వసతి గృహాల్లో కనీస వసతులు కరువు

### పెండ్లిమర్రి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల విద్యార్థులకు వసతి గృహాల్లో కనీస వసతులు కరువయ్యాయని త్రాగునీరు మరుగుదొడ్లు వంటి ప్రాథమిక అవసరాల కోసం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నారని పెండ్లిమర్రి మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా ఆరోపిం చారు.కూటమి ప్రభుత్వం పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకాన్ని సమృద్ధిగా నడపాలని విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా కొనసాగించాలని,,నేటి బాలలే రేపటి పౌరులన్న సూక్తిని దృష్టిలో ఉంచుకొని వారు ఉన్నత శిఖరాలను అధిరోహిం చేందుకు బాటలు వేయాలని బీ.సీ. పేద విద్యార్థులకు స్కాలర్షిప్ అందేలా చర్యలు చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

# పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు తాపించాలి

### – తల్లిపాలు బిడ్డకు అమృతంలో సమానం – ఐ సి ఎస్ సూపర్వైజర్ సౌజన్య



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు తాపించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య పేర్కొన్నారు. దువ్వూరు మండలం గుడిపాడు సెక్టార్ లోని అరుంధతి నగర్ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం గుడిపాడు సెక్టార్ సూపర్వైజర్ సౌజన్య మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు తాపించాలని, బిడ్డకు ముర్రుపాలు మొదటి టీకా, ముర్రుపాలలోఎన్నో పోషక విలువలు ఉన్నాయని ఆమె తెలిపారు, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన వారిద్దరి మధ్య ప్రేమానుబంధం పెరుగుతుంది అని తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన కొన్ని ప్రమాదకర వ్యాధులకు దూరంగా ఉండవచ్చు అని తల్లికి రొమ్ము క్యాన్సర్ , గర్భాశయ క్యాన్సర్ రాకుండా నివారించవచ్చుని , అంగన్వాడీ కేంద్రంలో కొత్తగా నమోదు అయినటువంటి గర్భవతులకు పోషక విలువలతో కూడినటువంటి ఆహారం గుడ్లు ,పాలతో పాటు ఆకుకూరలు పండ్లు,తీసుకొని ఆరోగ్యవంతమైన బిడ్డను ప్రసావి ంచాలని, ప్రసవించిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని గర్భవతులకు, బాలింతలకు , తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్భవ తులు ,బాలింతలు ,అంగన్వాడీ టీచర్ లక్ష్మీనరసమ్మ, ఆయా పాల్గొన్నారు.

# స్వచ్ఛత ముడిండ్లపల్లెలగా ఉండేటట్లు అందరూ సహకరించాలి

### – ఎంపీడీవో రామకృష్ణ – సర్పంచ్ మంచాల రాజగోపాల్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ప్రతిరోజు మూడిండ్ల పల్లె గ్రామపంచాయతీ పరిధిలో గ్రామాలలో ఉదయం 6 గంటల నుంచి 10 గంటల లోపు గ్రీన్ అంబాసిడర్స్ ప్రతిరోజు పొడి చెత్త, తడి చెత్త, ఇంటింటికి వెళ్లి సేకరిస్తున్నారని మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ, గ్రామ సర్పంచ్ మంచాల రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మూడిండ్ల పల్లె గ్రామంలో అంబాసిడర్స్ చేస్తున్న పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ , సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి లు మాట్లాడుతూ చెత్త సేకరణ పై ప్రభుత్వం ఐ వి ఆర్ యస్ కాల్స్ ద్వారా ప్రజలతో అడిగి తెలుసుకుం టున్నారు. కావున మీరు ఇంటి వద్దకు బండి వస్తున్నదా లేదా ఐ వి ఆర్ యస్ వారికి తెలియజేయాలని తెలిపారు. మండలం పరిధిలో మన గ్రామ పంచాయతీ స్వచ్ఛత మూడిండ్లపల్లె గా నిలవాలని మిమ్మల్ని కోరుతున్నాను అని తెలిపారు. కావున గ్రామపంచాయతీ ప్రజలందరూ మీ ఇంటి దగ్గరికి వచ్చి వారికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్ జి అబ్దుల్లా , అంబాసిడర్స్ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం




**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల మండలం ఎర్రగుంట్ల మున్సిపాలిటీలోని వేంపల్లి రోడ్డు1 అంగన్వాడి కేంద్రం నందు పల్లి పాల వారోత్సవాలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం నిర్మల మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని ఈ పాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని బిడ్డకు తల్లిపాలు సంపూర్ణ ఆరోగ్యాన్నిస్తాయని ఆ బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని ఆరు నెలల తర్వాత అనుబంధాహారమిస్తూ తల్లిపాలు రెండు సంవత్సరాలు కొనసాగించాలని ఈ పాలు తల్లి పాలు తాగించడం వల్ల తల్లికి బిడ్డకు అనుబంధం పెరుగుతుంది బిడ్డ శారీరకంగా మానస కంగా ఎదుగుదల ఎక్కువగా ఉంటుంది పిల్లలు ఐక్య ఎక్కువగా ఉంటుంది సులభంగా జీర్ణం అవుతాయి ఖర్చు లేనివి సమయం ఆదా అవుతుంది తల్లికి తల్లికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి గర్భసంచి త్వరగా ఏదో స్థానం తన ఎదవ స్థానానికి చేరుకుంటుంది బిడ్డకు బిడ్డకు మధ్య వ్యవధి ఏర్పడుతుంది రొమ్ము క్యాన్సర్ వ్యాధులు దూరమైతాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం నిర్మల అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త రామప్రభ ఆయమ్మ శివమ్మ తల్లులు పాల్గొన్నారు.

# ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా

### ఐసిడిఎస్ పిడి పి.రమాదేవి

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** పుట్టిన ప్రతి బిడ్డకు తల్లి ముర్రుపాలు తాపించాలని, ముర్రుపాలు చంటి పిల్లలకు మొదటి టీకా అని ఐ.సి.డి.ఎస్ పిడి పి.రమాదేవి అన్నారు.నగరంలోని వికలాంగుల కాలనీ సెక్టార్ లోని కొండాయపల్లి, బీడీ కాలనీ అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. గర్భవతులు, బాలింతలు, 3 నుంచి 6 సంవత్సరాల వయస్సున్న పిల్లలు కల్గిన తల్లులు ,కిశోరి బాలికలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు.తల్లి ముర్రు పాల ద్వారా బిడ్డకు అనేక ఉపయోగాలు ఉన్నాయని వివరించారు. ప్రతిరోజు తినే ఆహారంలో తప్పనిసరిగా ఆకుకూరలు, కూరగాయలు ఉండాలని సూచించారు.బాల్య వివాహాలు, స్కూలు డ్రాపౌట్స్,మహిళలకు ఏమైనా సమస్యలు ఉంటే 1098, 181, 100,112 టోల్ ఫ్రీ నెంబర్లలకు ఫోన్ చేయాలని చెప్పారు. గృహహింస, లైంగిక వేధింపులు, సైబర్ నేరాలు మొదలైన సమస్యలు ఉంటే సఖి-వన్



స్టాప్ సెంటర్ ను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ జె.వాణిశ్రీ,ఏసిడిపిఓ ఎన్.శోభారాణి, సూపర్వైజర్ డి.మాబుచాన్,సఖి వన్ స్టాప్ సెంటర్ అశ్విని,విజయ,మాధవిలత, మహిళలు పాల్గొన్నారు

# 15 న విడుదల ఉజ్జీవ సువార్త కూడికలు

### బ్రదర్ జి.పుష్పరాజు



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** ఈనెల 15వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు నగరంలోని వైయస్సార్ ఆడిటోరియంలో విడుదల ఉజ్జీవ సువార్త కూడికలు నిర్వహిస్తున్నట్లు ప్రసంగీకులు బ్రదర్ జి. పుష్పరాజు తెలిపారు. మంగళ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కింగ్ ఆఫ్ హెూలీ ఫైర్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో ఈ సువార్త కూడికలు నిర్వహి స్తున్నామని తెలిపారు. ఇదిగో నేనొక నూతన క్రియ చేయుచున్నాను. ఇప్పుడే అది మొలుచును. అనే అంశంపై ప్రసంగం ఉంటుందన్నారు. మధురమైన క్రైస్తవ స్తుతి గీతాలు గాయకులు పి.భాస్కర్ బృందం ఆలపిస్తారని చెప్పారు.ప్రతి క్రైస్తవుడు భారతీయునిగా గర్వించాలని, క్రైస్తవునిగా అతిశయించాలని ఉద్బోధించారు. పవిత్రమైన బైబిల్ గ్రంథంలో దేశమా భయపడక సంతోషించి గంతులు వేయుము యెహెూవా గొప్ప కార్యములు చేసెను. అని వ్రాయబడి ఉందని గుర్తు చేశారు. కూడికలకు కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరు ఆహ్వానితులేనని తెలిపారు. కూడికల అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేశామని ప్రతి ఒక్కరు విచ్చేసి దేవుని దీవెనలు పొందాలని వారు కోరారు

# కులుకు భజన కళాకారుడు సగిలి పుల్లయ్య ఆకస్మిక మృతి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలో హృదయ పేట గ్రామానికి అవార్డు గ్రహీత భజన పుల్లయ్య తెలుగు రాష్ట్రాలలో ప్రఖ్యాతి గాంచిన కులుకు భజన కళాకారుడు హంస అవార్డు గ్రహీత సగిలి పుల్లయ్య సోమవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందాడు... పొద్దుటూరు సమీపంలోని ఓ గ్రామంలో భజన కార్యక్రమంలో ఉండగా ఆయన కుప్పకూలిపోయారు. వెంటనే పొద్దుటూరు వైద్యశాలకు తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. పుల్లయ్య కలసపాడు మండలం లింగారెడ్డి పల్లె పంచాయతీలోని హృదయపేట గ్రామానికి చెందినవారు. చిన్ననాటి నుండే భజనలో ఆరితేరి రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రంలలో కూడా భజన ప్రదర్శనలు ఇచ్చి ప్రఖ్యాతి గాంచారు. మంగళవారం ఆయన మృతదేహాన్ని హృదయపేట తీసుకువచ్చి ప్రజల సందర్శనార్థం హంస అవార్డు గ్రహీత పుల్లయ్య మృతదేహానికి నివా ళులు అర్పించినవారు వైసిపి టిడిపి నాయకులు బంధుమిత్రులు స్నేహి తులు అవార్డు గ్రహీత భజన పుల్లయ్య శిశువులు. ఫాదర్స్. కొత్తపల్లి మనో హర్ పోరుమామిళ్ల డీన్ జాల విజయభాస్కర్ చెన్నూరు విచారణ గురువులు విజయరావు బద్వేల్ ఫాతిమా చర్చి విచారణ గురువులు లక్కినేని ఆరోగ్య రాజు ఫాదర్ గుడిమే జయన్న ఫాదర్ గుడిసిన పల్లె సురేష్ ఫాదర్ విజయ బాబు దళిత నాయకులు కలసపాడు కాశి నాయన పోరుమామిళ్ల కోడూరు ప్రజలు మృతుడు అవార్డు గ్రహీత భజనపుల్లయ్యకు నివాళి అర్పించారు.

# 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు

– పుట్టిన బిడ్డకు ముర్రిపాలు తాగించాలి
– ఐసిడిఎస్ దువ్వూరు సెక్టార్ సూపర్వైజర్ వరలక్ష్మి




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** చాపాడు ప్రాజెక్టు దువ్వూరు సెక్టార్ దువ్వూరు గ్రామంలోని 9వ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు మరియు ఎస్ ఏ ఎం, ఎంఏఎం డే నిర్వహించడం జరిగినది దువ్వూరు సెక్టార్ ఐసిడిఎస్ వరలక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి ఆగస్టు 7 వరకు తల్లి పాల వారోత్సవాలు జరుపుకుంటామని తల్లి పాల ప్రాముఖ్యత తల్లి పాలు ఇవ్వటం వలన బిడ్డకు మరియు తల్లికి కలిగే ప్రయోజనాల గురించి వివరిస్తూ తల్లి పాలు బిడ్డకు అమృతం వంటివని, పుట్టిన గంటలోపు తల్లి పాలు ఇవ్వాలని, ముర్రుపాలు బిడ్డకు మొదటిగా అని వివరించడం జరిగింది. అదే విధంగా ప్రతినెల 5 వ తేదీన అంగన్వాడీ కేంద్రంలో ఎస్ఏఎం, ఎంఏఎం డే నిర్వహించడం జరుగుతుందని యీ కార్యక్రమంలో ప్రతి నెల అంగన్వాడీ కార్యకర్త 0–5 సం పిల్లలకు పెరుగుదల పర్యవేక్షణ జరుపుతా లోప పోషణ గల పిల్లలను అనగా వయసు కు తగ్గ బరువు వయసు కు తగ్గ ఎత్తు, ఎత్తు కు తగ్గ బరువు లేని పిల్లలను గుర్తించి వారి తల్లి, దండ్రులును సమావేశ పరిచి వారి పిల్లల పోషణ స్థాయి గురించి వివరించాలని మరియు ఆ పిల్లలను అంగన్వాడీ కార్యకర్త నెలలో రెండు సార్లు ఎత్తు బరువు ను చూస్తూ ఆ బిడ్డ సాధారణ స్థాయి కి వచ్చే వరకు అదనపు ఆహారం ఇస్తూ తగు చర్యలు తీసుకోవాలని మరియు గర్భవతి గా ఉన్నప్పటి నుండి సరియిన పోషకాహారం తీసుకోవాలని మరియు తల్లి దండ్రులు కూడా ఇటువంటి పిల్లల పోషణ స్థాయి పెంచుటకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వివరించడం జరిగింది. ఈ క్రమంలో అంగన్వాడీ కార్యకర్త లు, గర్భవతులు బాలింతలు మరియు తల్లి దండ్రులు పాల్గొన్నారు

# వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేయాలి

– ఏపియూడబ్ల్యూజె అధ్యక్షుడు వి.రఘునాథ్ రెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు వెంటనే జారీ చేయాలని, పెండింగ్ సమస్యలు పరిష్కారించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఏపియూడబ్ల్యూజె) వేంపల్లె మండలశాఖ అధ్యక్షుడు వరికూటి రఘునాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆ యూనియన్ పిలుపు మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాల యంలో ఆర్ఐ లోకేష్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త అక్రిడిటేషన్లు జారీ చేయడంలో అనవసర జాప్యం చేస్తుందని, దీంతో జర్నలిస్టులు పలు సదుపాయాలు పొందలేక పోతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో అడ్డగోలు, అసంబద్ధ నియమావళితో అక్రిడిటేషన్ల సంఖ్య తగ్గించి, గడువును పదేపదే పొడగిస్తూ తీవ్రంగా వేధించినట్లు తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు లేకపోవడమే కాకుండా హెల్త్ కార్డు పొందే అవకాశాన్ని కోల్పోయారని మండిపడ్డారు. ఆ నియమావళిని సవరించి, పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన ఇప్పటికీ సవరణకు సంబంధించిన కొత్త జీఓ విడుదల కాలేదని, గత ప్రభుత్వం జారీ చేసిన అక్రిడిటేషన్లు ఇంకా కొనసాగుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మరోసారి గడువు పొడగించకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడిటేషన్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు మహబూబ్ బాషా, మధుసూదన్ రెడ్డి, శివకేశవరెడ్డి, ఖదీర్, కేశవ ప్రతాప్ రెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలు నిర్వహించాలి



**తొండూరు మేజర్‌న్యూస్ :** తొండూరు:సంతకొవ్వూరు ప్రాథమిక అరోగ్య కేంద్రంలో ఆశా డే సందర్భంగా వైద్యాధికారి డాక్టర్: శ్రావణ్ కుమార్ రెడ్డి. ఆద్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు ఫ్రైడే–డ్రైడే ప్రాముఖ్యత గురించి మలేరియా, డెంగ్యూ వ్యాదుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో వైద్యాధికారి డాక్టర్: శ్రావణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలకు మలేరియా రక్తపూతల టార్గెట్ ను ప్రతి ఆరోగ్య కార్యకర్త పూర్తి చెయ్యాలని,ప్రతి బుధువారం, ప్రతి శనివారం రక్తపూతలు ల్యాబ్ కు ఇవ్వాలి అని,గ్రామాలలో ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని డాక్టర్:శ్రావణ్ కుమార్ రెడ్డి అన్నారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ప్రతి శుక్రవారం సచివాలయం పరిధిలోని ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది ఇంటింటా లార్వా సర్వే నిర్వహించాలని, మరియు దోమలు పెరుగుదలకు కారణమైన నీటి నిల్వలను తొలగించాలి అని ప్రజలకు గ్రూప్ మీటింగ్ లు పెట్టి, దోమ లార్వాను ప్రజలకు చూపించి దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోధ వ్యాది. మెదడు వాపు వ్యాది వస్తాయి అని ప్రజలకు తెలియజేయాలి అని ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రమణ్యం . సూపర్ వైజర్ రాధ పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా అంగన్ వాడి విధులు

మెరిట్ కార్యకర్తను నియమించాలి
టిడిపి నాయకులు జగన్ మోహన్ రెడ్డి



**రాజుపాళెం,మేజర్‌న్యూస్ :** గత కొన్ని నెలలుగా కొట్టాల అంగన్ వాడి కేంద్రంలో కార్యకర్త పోస్ట్ ఖాళీగా ఉండడంతో ఆకేంద్రం అస్తవ్యస్తంగా మారిందని వెంటనే కార్యకర్తను నియమించాలని టిడిపి నాయకులు ఈదుల జగన్ మోహన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు ఈ ఖాళీగా ఉన్న కార్యకర్త పోస్టుకు వీలైనంతతొందరగా నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు ఉన్నత చదువులు చదివి మెరిట్ కలిగిన కార్యకర్తను నియమించాలన్నారు అలా చేయడంవల్ల అంగన్ వాడి కేంద్రం పరిధిలోనిచిన్నారులు గర్భవతి మహిళలకు మెరుగైన సదుపాయాలు బోధన అందుతుందన్నారు చిన్నారులకు ఆటపాటలతో పాటు ప్రైమరీ విద్యను అందించేందుకు ఉన్నత చదువులు చదివి మెరిట్ కలిగిన మహిళ కార్యకర్త వల్ల సాధ్యమవు తుందన్నారు ఖాళీగా ఉన్న కొట్టాల అంగన్ వాడి కార్యకర్త పోస్టుకు మెరిట్ కలిగినవారి నినియమించాలని తాను గ్రామ ప్రజలతో కలిసి ప్రొద్దుటూరు శాసన సభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరికీ విన్నవిం చడం జరిగింది అన్నారు ఆ దిశగా ఐసిడిఎస్ జిల్లా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# సామూహిక వరలక్ష్మీ వ్రతం

**ఈనెల 8న వెల్లాల సంజీవరాయస్వామి కళ్యాణమండపంలో ఏర్పాటు**



**రాజుపాళెం,మేజర్‌న్యూస్ :** జిల్లాలోని ప్రముఖవెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రావణ శుక్రవారం సంద ర్భంగా ఈనెల 8న ఉచితసామూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహి స్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీ నారాయణ రెడ్డి ఆలయ ఈవో కె.వి.రమణ తెలిపారు అదే రోజుఉదయం 9 గంటలకు శ్రీ సంజీవరాయ స్వామి కళ్యాణ మండపంలో ఈ సామూహిక వరలక్ష్మి వ్రతం ఉంటుం దన్నారు వరలక్ష్మి వ్రతానికి హాజరయ్యే మహిళలు పూలు పండ్లు టెంకాయలు వారే తెచ్చుకోవాలని సూచించారు మిగతా పూజా సామాగ్రి పసుపు కుంకుమ జాకెట్టు గాజులు పండ్లు దేవస్థానం అందిస్తుందని వివరించారు వ్రతం పూర్తి అయిన తర్వాత భోజన సౌకర్యం ఉంటుందని తెలిపారు ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతంలో మండలంలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రావణ లక్ష్మి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# రైతులు పొలం పిలుస్తోంది కార్యక్రమంని ఉపయోగించుకోండి




**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండల వ్యవసాయ అధికారి కె. చంద్ర మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కలసపాడు మండలం లోని సింగరాయపల్లి లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమం నాకు కడప జిల్లా వనరుల కేంద్రం నుంచి వ్యవసాయ అధికారి పద్మజ మరియు శాస్త్రవేత సునీల్ కుమార్ రెడ్డి పాల్గొనడం జరిగింది, ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఇపంట నమోదు కార్యక్రమం మొదలైందని ఇప్పటికీ 350 ఎకరాలు నమోదు చేయడం జరిగిందన్నారు ...ఈ సందర్భంగా వారు కలసపాడు మండల రైతులకు ఉద్దేశించి పంట నమోదు చేయించుకొని రైతుకు అన్నదాత సుఖీభవ , ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే పంట నష్ట పరిహారం, పంట ఇన్సూరెన్స్ మరియు మద్దతు ధర లభించదని వారు తెలియజేశారు. .అలాగే వివిధ పథకాల గురించి వివరించారు మీకు ట్రాక్టర్ పనిముట్లు, పట్టలు, స్ప్రేయర్స్ కావాల్సిన వారు మీ రైతు సేవా కేంద్రం లలో పేర్లు నమోదు చేసుకుంటే వచ్చిన వెంటనే తెలియజేయడం జరుగుతుంది . శాస్త్రవేత్త సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వివిధ పంటలలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు గురించి వివరించడం జరిగినది , జిల్లవనరు కేంద్ర వ్యవసాయ అధికారి పద్మజ మాట్లాడు మట్టిన ముల పరీక్షలు మరియు లోపలకు తీసుకోవలసిన పద్ధతులు వివరిం చడం జరిగినది .ఈ కార్యక్రమం లొ రైతు సేవ కేంద్ర సిబ్బంది శ్రీనివాసులు , సుబ్రమణ్యం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది , రైతులు పాల్గొన్నారు

# వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు

## పులివెందులలో పట్టు కోల్పోయిన వైసీపీ చేజారిన క్యాడర్‌లి
## బీటెక్ రవి నాయకత్వంలో పని చేసేందుకు మేము సిద్ధం

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల వైసీపీకి నుకలు చెల్లాయి వైసీపీని నమ్మే స్థితిలో పులివెందుల ప్రజలు లేరు మా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు నచ్చే స్వచ్ఛందంగా మా పార్టీలోకి చేరుతున్నారని, మారెడ్డి భరత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పులివెందుల మండల జడ్పీటీసీ ఉప ఎన్నిక వేళా వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు ఊపందుకున్నాయి. పులివెందుల మండలం నలపురెడ్డి పల్లె గ్రామానికి చెందిన వైసీపి నాయకుడు ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో పలు కుటుంబాలు పులివెందుల తెలుగుదేశం కార్యాలయంలో మారెడ్డి భరత్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా మారెడ్డి భరత్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు పులివెందుల అభివృద్ధిపై వైసీపీకి చిత్తశుద్ధి లేదని ఐదు ఏళ్ళు అధికారంలో ఉన్నా కూడా పులివెందులను పట్టించుకోలేదు .పులివెందుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో చేస్తుంది అని యర్రబల్లె చెరువుకు ఉన్న దీర్ఘకాలిక సమస్యను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి



48 గంటల్లోనే పరిష్కరించారు. పులివెందుల అభివృద్ధి బీటెక్ రవి తోనే సాధ్యమని బీటెక్ రవి నాయకత్వంలో పని చేసేందుకు మేము స్వచ్ఛందంగా వైసీపీ నుంచి టీడీపీలో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి వెంకట్రామిరెడ్డి మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జెడ్పిటిసి ఎన్నికల ప్రచారంపై పోలీస్ శాఖ 'డ్రోన్' నిఘా



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** ఆగస్టు 12 తేదీన పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నిక నేపథ్యంలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంపై జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు అత్యాధునిక డ్రోన్ కెమెరా ద్వారా నిఘా ఉంచుతున్నారు. మంగళవారం పులివెందుల మండలంలోని ఆర్. తుమ్మలపల్లి, నల్లపురెడ్డి పల్లి, రాగిమాని పల్లి, రాయలాపురం ప్రాంతాల్లో జరుగుతున్న ఎన్నికల ప్రచారంపై డ్రోన్ కెమెరా ద్వారా పర్యవేక్షించారు. వివిధ పార్టీల అభ్యర్థులు చేస్తున్న ప్రచారం ప్రశాంత వాతావరణంలో జరిగేలా, ఓటర్లు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు ముందస్తు ప్రణాళికలో భాగంగా పోలీస్ అధికారులు చర్యలు చేపట్టారు. పులివెందుల అర్బన్ సి.ఐ చాంద్ బాషా, రూరల్ సి.ఐ ఎన్.వెంకటరమణ, ట్రాఫిక్ సి.ఐ హాజీవలి, పులివెందుల టౌన్ ఎస్.ఐలు వి.నారాయణ, విష్ణునారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులంతా మా కుటుంబ సభ్యులే

### బద్వేల్ టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి..
### రితీష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షుడు కొండపల్లి సుబ్బారావు..
### ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి సుబ్బారావు సన్మానించిన రితీష్ రెడ్డి..

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గంలోని ఆర్యవైశ్యులంతా మా కుటుంబ సభ్యులని బద్వే ల్ నియోజకవర్గ సమన్వయ కర్త రితీష్ రెడ్డి అన్నారు. బద్వేల్ పట్టణంలో ఈ మధ్యకాలంలో జరిగిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షుడిగా కొండపల్లి చిన్న సుబ్బారావు అధ్యక్ష ఎన్నికలలో గెలిపించేందుకు అన్ని విధాల సహకరించిన బద్వేల్ మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కనుమల్లపూడి వరప్రసాద్ సహకారముతో మాపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు ఆయన సూచనల మేరకు బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డిని అధ్యక్షునిగా విజయం సాధించిన కొండపల్లి చిన్న సుబ్బారావు ఆయనకు మద్దతు తెలిపిన ఆర్యవైశ్యులు అందర్నీ సమావేశపరిచి వారందరి సారథ్యంలో రితీష్ రెడ్డినిమర్యాదపూర్వకంగా కలిసి న ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షు లు కొండపలచిన సుబ్బారావుని రితీష్ రెడ్డి కొండపల్లి చిన్న సుబ్బారావుకుపట్టు శాలవతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమే అని ఆర్యవైశ్య ఒకరిని ఒకరు పరస్పర సహకారంతో ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన అన్నారు. ఏదైనా మా తరపున మీకు చేయవలసిన పనులు ఉంటే మీరు ఒక కమిటీగా ఏర్పడి నా దృష్టికి తెలియపరిస్తే సత్వరమే పరిష్కరించేందుకు అన్ని విధాల కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యులఏమైనా ఆర్థికంగా వెనుకబడి పేదరికంలో ఉండే వారిని గుర్తించి వారి ఆర్థిక అభివృద్ధికి బలోపేతం చేసేందుకు నా వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యులలో నిరుపేదలు ఎవరైనా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పి ఫోర్ అనే పథకాన్ని తెలుసుకొని దాని ద్వారా మంచి పథకాలు లబ్ధి పొందవచ్చు మీకు ఎలాంటి సహాయ సహకారాలున్నా నిర్భయంగా వచ్చి నాతో చర్చించి మీకు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అనంతరం వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రితీష్ రెడ్డిని గజమాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉరిమి శ్రీనివాసులు చిన్ని నరసింహా దిండుకుర్తి సుబ్బరాయుడు భూపాలం నాగరాజ మాలేపాటి వెంకటేశ్వరరావు చందన్ వాటర్ వెంకట సుభాష్ పెసల వెంకటేశ్వర్లు కొప్పరపు శివప్రసాద్ భూపాలం రాఘవ బచ్చు నాగేశ్వరరావు తీరివిది లక్ష్మణరావు తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.





**రితిష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన కొండపల్లి సుబ్బారావు..!**

శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం నూతన అధ్యక్షుడిగా ఎన్నికలలో గెలుపొందిన కొండపల్లి చిన్న సుబ్బారావు మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితీష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పట్టు శాలవతో సన్మానించారు. అనంతరం ఎన్నికలలో విజయం సాధించిన కొండపల్లి సుబ్బారావు ఆయన అభినందన తెలిపి శాలువతోఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ప్రసాద్ ఉరిమిశ్రీనివాసులు దిండి దిండుకుర్తి సుబ్బ రాయుడు చిన్ని నరసింహ భూపాలం నాగరాజా మాలపాటి వెంకటేశ్వరావు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు ఆయనను కలిశారు.

# చిన్నారి అనిక " వరల్డ్ రికార్డు

### తెలుగు ఖ్యాతికి గర్వకారణం
### ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి.. జిల్లా ఎస్పీ అభినందన





**వల్లూరు మేజర్‌న్యూస్ :** అతి చిన్న వయసులో చిన్నారి అనిక నోబెల్ -కలామ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకుంది వల్లూరు మండలం గంగాయాపల్లెకు చెందిన దుగ్గనపల్లి రమణారెడ్డి-దీపికల కుమార్తె 5 సంవత్సరాల(అనిక) 60 తెలుగు సంవత్సరాల పేర్లు కేవలం 25 సెకండ్లలో చెప్పడంలో ఈ రికార్డు సాధించింది, విషయం తెలుసుకున్న కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మంగళవారం కడప బిల్డప్ వద్ద ఉన్న పుత్తా ఎస్టేట్ టిడిపి కార్యాలయనికి చిన్నారి అనిక, తల్లిదండ్రులను పిలిపించి ప్రత్యేకంగా అభినందించారు, తెలుగు ఖ్యాతి ఇమదింపాచేసిన చిన్నారి ఆనిక ప్రతిభకు కృషి చేసిన తల్లిదండ్రులను ఆదర్శంగా తీసుకుని మిగతావారు కూడా తమ పిల్లలను మంచి ప్రజ్ఞావంతులుగా తీర్చిదిద్దాలన్నారు, అలాగే చిన్నారి అనిక ప్రతిభను జిల్లా ఎస్పీ ఈ.జి.అశోక్ కుమార్ కు తెలియడంతో ఆయన ఆ చిన్నారిని తన చాంబర్ కు పిలిపించి ప్రత్యేకంగా అభినందించారు, ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ( సొసైటీ బ్యాంక్ చైర్మన్) లేబాక నాగేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి చిన్నారి తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## ప్రజా స్పందన బాగుంది.. మా పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయి.. ఎస్. పి. జి. ఆర్.

**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** ఆగస్టు 12 వ, తేదీ జరగబోవు జెడ్ పి టి సి ఉప ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ కమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు పుత్తా. కృష్ణ చైతన్య రెడ్డి,, పెండ్లిమర్రి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎస్. పి. జి. ఆర్. లు మంగళవారం నాడు పులివెందుల నియోజకవర్గం, సింహాద్రిపురం మండలం, నల్లపురెడ్డి పల్లె ప్రాంతంలో ప్రచార నిమిత్తం పాల్గొన్న సందర్భంగా ప్రజల స్పందన చాలా బాగుందని, కూటమి ప్రభుత్వ పథకాలే మా జడ్పిటిసి అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి విజయానికి సోపానాలని తెలుగుదేశం పార్టీ పెండ్లిమర్రి మండల అధ్యక్షుడు ఎస్. పి. జి. ఆర్. ఓ ప్రకటనలో తెలిపారు.



# ప్రకృతి వ్యవసాయ రైతుల సర్టిఫికేషన్ డైరీస్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల లో సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ రైతులకు కొరకు రైతుల సర్టిఫికేషన్ డైరీలు,రిజిస్టర్ లు, ఫర్మ్స్, 4500 మంది రైతులు కు సంబంధించిన పుస్తకాలు డిస్ట్రుబ్యూషన్ చేయడం జరిగింది అదేవిధంగా వాటి వల్ల ఉపయోగాలు గురించి, ప్రకృతి వ్యవసాయం చేస్తూ రైతుల ఉత్పత్తలను గుర్తించి మార్కెటింగ్ స్వదేశీ మరియు,విదేశాలకు ఎగుమతి చేయడం ఉపయోగపడుతుంది రైతు లకు ఇది ఒక మార్కెట్ గుర్తింపు సటిఫికేషన్ ను రైతు సాధికారి సంస్థ గుర్తించి వారికి ఈ సటిఫికేషన్ సదుపాయాలు, కల్పింస్తుంది .ఈ కార్యక్రమంలో పులివెందుల మండల వ్యవసాయ అధికారి, చెన్నారెడ్డి, లింగాల మండల, వ్యవసాయ అధికార, రమేష్ నాయక్, మార్కెటింగ్ ఎన్ ఎఫ్ ఏ శ్రీనాథ్ రెడ్డి, మాస్టర్ ట్రైలర్, భాస్కర్ రెడ్డి, మోడల్ మేకర్స్, యమిని లత శ్రీనివాసులు, యూనిట్ ఇంచార్జి లు, రామ్మోహన్ నాయుడు, వెంకటేష్, జయ నాయక్, అంజన్ రెడ్డి,సి డి ఐ సుబాహోనిబి ఇంటర్నల్ కమ్యూనిటీ రిచర్చ్ పర్సన్స్ మరియు వెలుగు సిబ్బంది హాజరు కావడం జరిగింది.

# పంటల బీమా గడువు ఆగష్టు 14 వరకు పొడిగింపు

## వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** మండల వ్యవసాయ అధికారి వి. చెన్నా రెడ్డి ఎర్రబల్లి 2 రైతు సేవా కేంద్రం లొ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పంటల బీమా రైతులకు ధీమా అని తెలిపారు. 2025 ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలకు ఇన్సూరెన్స్ చేసుకొనుటకు అనుమతి(నోటిఫైడ్) పొందిన పంటలకు పంటల బీమా ప్రీమియం చెల్లించాలని రైతులను కోరారు. దిగుబడి ఆధారిత పంటల బీమా పథకం కింద కేటాయించిన పంటలు వరి,, జొన్న,, కంది, మినుము, , పసుపు, ఉల్లి పంటలకు గతంలో జులై 31 తేదీ లోపల వున్న పంటల బీమా ప్రీమియం గడువును ఆగష్టు 14 వ తేదీ వరకు పొడిగించడమైనది అని తెలిపారు. వరికి ఎకరానికి రూ 84, జొన్నకు రూ38, కందికి రూ36, మినుముకు రూ 38, ఉల్లికి రూ90, పసుపు కు రూ 180 ప్రీమియం అమౌంటును రైతులు ఫ్యూచర్ జనరల్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మీద బీమా ప్రీమియం అమౌంట్ ని మీ సేవ కేంద్రం లొ చెల్లించాలని తెలిపారు. బ్యాంకుల్లో రుణాలు పొందిన రైతుల ఇన్సూరెన్స్ ప్రీమియం అమౌంటు గడువును ఆగష్టు 31 వరకు పొడిగించడమైనది అని తెలిపారు. బ్యాంకుల్లో రుణాలు పొందని రైతులు ఆయా గ్రామాల రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి వారిచే పంట ధ్రువీకరణ పత్రం తీసుకొని భూమి పాసుబుక్, ఆధార్ కార్డు మరియు బ్యాంకు పాసుబుక్ ని తీసుకొని మీసేవ కేంద్రం లో సమర్పించి పంటల బీమా ప్రీమియం అమౌంట్ ను ఆగష్టు 14 వ తేదీ లోపల పే చేయాలన్నారు. రైతులు సాగు చేసిన పంటలకే పంటల బీమా ప్రీమియం చెల్లించి పంట నమోదు ఈ క్రాప్ బుకింగ్ కూడా చేయించుకోవాలని రైతులకు తెలిపారు. ఫసల్ బీమా పథకం పంట నమోదు తో లింకు చేయబడినది. పంట నమోదు ఈ క్రప్ బుకింగ్ కాకపోతే ఫసల్ బీమా పథకం వర్తించదు అని రైతులు గమనించాలి అని తెలిపారు. అనంతరం గ్రామములో కంది పంట సాగు చేసే రైతులకు ఉచితంగా కంది మినీ కిట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కందుల మినీ కిట్లు కావలసిన రైతులు రైతు సేవా సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# భజన సంప్రదాయ యుగానికి ముగింపు

**భజన పుల్లయ్య గారి ఆకస్మిక మరణం పట్ల ప్రగాఢ సంతాపం – ఓబుళాపురం శోభన్ కుమార్ జాతీయ కార్యవర్గ సభ్యులు – మాదిగ ఉద్యోగుల సమాఖ్య**



**కలసపాడు మేజర్‌న్యూస్ :** మారుమూల గ్రామంలో జన్మించి అనన్యసామాన్యమైన కీర్తి ప్రతిష్టలు పొంది భక్తిరసభరిత కళా ప్రస్థానానికి జీవం పోసిన భజన పుల్లయ్య గారి ఆకస్మిక మరణం యావత్ సమాజాన్ని కుదిపేసింది.ఆయన దైవభక్తికి నిలువెత్తు నిదర్శనంగా సమాజంలో భజన కళా వైభవాన్ని పరిచయం చేసిన ప్రతిభావంతుడు.తెలుగు యూనివర్సిటీ హైదరాబాద్ కళారంగంలో ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేస్తూ, విద్యార్థులకు భజనకళా శ్రద్ధను అలవాటు చేసిన మార్గదర్శి.అనేక ప్రభుత్వ పురస్కారాలు, ప్రైవేటు అవార్డులతో సత్కరింపబడిన కళాకారుడు.కుల, మత, ప్రాంత భేదం లేకుండా అందరితో కలగలపుగాఉండే మనిషి.ఆయన సేవలు అన్ని కోణాల్లో చిరస్మరణీయమైనవి.కుల స్థాయిని అధిగమించి కళారంగంలో తళుక్కున మెరిసిన తొలి తరగతి కళాకారుడిగా, భక్తి భావాన్ని సామాన్య ప్రజల హృదయాల్లో నింపిన సాధనాచారి.తలలో నాలుకగా గ్రామానికి మార్గనిర్దేశం చేసిన సాంఘిక వ్యక్తిగా పేరు గడించారు.ఈ విషాద సమయంలో భజన పుల్లయ్య గారి కుటుంబానికి, శిష్య పరివారానికి, అభిమానులకుమాదిగ ఉద్యోగుల సమాఖ్య హృదయపూర్వక సానుభూతి,ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించాలని కోరారు.

# ఎన్డీఏ ప్రభుత్వం,విద్యార్థుల సమస్యలు అనగదొక్కేందుకు కొత్త జీవో

**ప్రభుత్వ ఉత్తర్వులు ప్రజాస్వామ్య విరుద్ధం..**

**విద్యార్థులను రాజకీయాలకు దూరం చేసేందుకే ప్రభుత్వం కొత్త జీవో**

**ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి వినతి**

**ఏఐఎస్ఏ కడప జిల్లా సి . దినేష్ కుమార్**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** విద్యార్థుల హక్కులను హరించేలా పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు మరియు ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశించకుండా నిషేధిస్తూ ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఉత్తర్వులను ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఏఐఎస్ఏ కడప జిల్లా అధ్యక్షుడు సి . దినేష్ కుమార్ దీని పైన తీవ్రంగా ఖండిస్తూ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జీవో రద్దు చేయాలని ఆయనకు తెలిపారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, హక్కుల కోసం, విద్యారంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తాయని,.ఈ పద్ధతిలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్య అని ఆరోపించారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థుల సమస్యలు బయటకు రానీయకుండా అనగదొక్కేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవో తీసుకువచ్చిందని మండిపడ్డారు. ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న ఆహారం నాణ్యంగా ఉందా ప్రతి సబ్జెక్టులకు టీచర్లు ఉన్నారా వాష్రూమ్స్ టాయిలెట్స్ సరిగా ఉన్నాయా టీచర్స్ విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారా, కేజీబీవీ గురుకుల మోడల్ స్కూల్ లో విద్యార్థులకు న్యాయమైన ఆహారం దొరుకుతా ఉందా,, ఇలాంటి అంశాల పైన విద్యార్థి సంఘాల నాయకులు సమస్యలు సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తారు. ఆ సమస్యలు తెలుసుకోకుండా ఉండడానికి ఈ జీవో తీసుకువచ్చి అవినీతి అక్రమాలను పెంచి పోషిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. విద్యార్థి సంఘాల నాయకుల పోరాట ఫలితంగా రాష్ట్రంలో నేడు చాలా ప్రభుత్వ విద్యాసంస్థలు ప్రభుత్వ హాస్టల్లో ప్రభుత్వ గురుకుల కేజీబీవీ మోడల్ స్కూల్లో ఏర్పాటు చేశారంటే విద్యార్థి సంఘాల నాయకులు చేసిన పోరాటమే అని కోరుకుంటూ, పులివెందులలోని ఎమ్మెల్సీ నివాసంలో వినతి పత్రాన్ని అందజేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని జీవో రద్దు చేసే విధంగా చూడాలని ఆయనను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఏఐసఏ పులివెందుల పట్టణ అధ్యక్షుడు ఎల్. నరేష్ తదితరులు పాల్గొన్నారు .

# జర్నలిస్టుల సమస్యలపై తాసిల్దార్ కు వినతి పత్రం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** జర్నలిస్టుల సమస్యలపై మంగళవారం ఏపీడబ్ల్యూజేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులు పోరుమామిళ్ల మండల తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. చాలా కాలం నుండి పాత ఆక్టిడేషన్లను పొడిగించుకుంటూ పోతున్నారే తప్ప ప్రభుత్వం కొత్త అక్రిడేషన్ లను ఇవ్వడం లేదన్నారు. జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ అమలు కావాలంటే అక్రిడేషన్ తప్పనిసరిగా ఉండాలన్నారు జర్నలిస్టుల అనేక సమస్యలను దృష్టిలో ఉంచుకొని కొత్త అక్రిడేషన్ లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎం భాస్కర్ నాగేంద్ర ఎం సి రమణ భాస్కర్ షరీఫ్ శ్రీకాంత్ దాదా పీర్ తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులను చీల్చలేరు.. మన ఐక్యతను దెబ్బతీయలేరు

**ఫ్యాన్ గుర్తుకు ఓట్టేద్దాం! – గెలుపు తలుపు తడదాం ! – అత్యధిక మెజార్టీతో తుమ్మల హేమంత్ రెడ్డిని గెలిపించుకుందాం – వైఎస్ కుటుంబంపై ప్రేమను మరోమారు చాటి చెప్పుదాం**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల జడ్పీటిసి ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని ఆర్. తుమ్మలపల్లి పంచాయితీ లోని గ్రామాలలో వైసిపి జడ్పీటిసి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి , రమేష్ యాదవ్ , వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, జెడ్ పి చైర్మన్ రామ గోవిందరెడ్డి మరియు వైకాపా శ్రేణులు నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా గ్రామంలో ఉన్న ప్రతి ఇంటి వద్దకు వెళ్లి జడ్పీటిసి అభ్యర్థి హేమంత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గడపగడపకు వెళ్లి అభ్యర్థించారు. ఈ సందర్భంగా వైకాపా శ్రేణులు మాట్లాడుతూ ఈనెల 12వ తారీకు జరగబోవు జడ్పీటిసి ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలవడం తథ్యమని, టిడిపి నాయకుల మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు ఎవరు లేరు అని, ఇచ్చినటువంటి హామీలు ఏ ఒక్కటి నెరవేర్చని ఘనత చంద్రబాబుకే దక్కుతుందని, రాష్ట్రవ్యాప్తంగా జగన్మోహన్ రెడ్డికి జనాదరణ పెరుగుతుంటే చూడలేక వైసీపీ నాయకుల పైన అక్రమ కేసులు బనాయిస్తున్నారని, వైసిపి నాయకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, టిడిపి నాయకులు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన రానున్న జడ్పీటిసి ఎన్నికలలో ప్రజలు వైసిపికి పట్టం కట్టడం గ్యారెంటీ అని, అంతేకాకుండా రానున్న రోజుల్లో వైసిపి ప్రభుత్వం మళ్లీ రావడం 100% అని, మళ్లీ జగన్మోహన్ రెడ్డి అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతాయని, ఇంటింటికి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ నవరత్న పథకాల గురించి గత ప్రభుత్వం చేసిన మేలు గురించి వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు తమ విలువైన ఓటు వేసి ఘనవిజయం అందించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, పార్నపల్లి కిషోర్, వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరారెడ్డి, మోట్ నూతనపల్లి నాయుడు, ఓ రసూల్, సర్వోత్తమ్ రెడ్డి, మైనార్టీ నాయకులు నూరుల్లా. నియోజకవర్గ వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వై.వీ.యూ.లో ప్రశాంతంగా ముగిసిన ఇంటర్వ్యూలు



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** వైవియూలో ఎంబీఏ శాఖలో గెస్ట్ ఫ్యాకల్టీల నియామకం కోసం ఇంటర్వ్యూలు సోమవారం నాడు ప్రశాంతంగా ముగిశాయి. విశ్వవిద్యాలయ ప్రిన్సిపల్ ఆచార్య టి శ్రీనివాస్ మార్గ దర్శకంలో ఇంటర్వ్యూలు కొనసాగాయి, సబ్జెక్ట్ ఎక్స్పర్ట్ గా తిరుపతి నేషనల్ సాంస్క్రిట్ విద్యపీట్ ఎం.సీ.ఏ. విభాగ ప్రొఫెసర్ జి శ్రీధర్ హాజరు కాగా వై వి యు ప్రొఫెసర్ ఏజీ దాము, కామర్స్ మేనేజ్మెంట్ డీన్ ప్రొఫెసర్ వై సుబ్బరాయుడు, ఎంబీఏ విభాగ అధిపతి డాక్టర్ పి. సరిత, డాక్టర్ గంగయ్య ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలలో అభ్యర్థుల మైక్రో టీచింగ్ ను, అకడమిక్ ప్రతిభను పరిశీలించారు. విద్యార్థుల మార్కు లను పరిగణలోకి తీసుకొని ఎంపికైన వారి జాబితాను ప్రకటిస్తామని తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలపై ఆర్ డి ఓ ఏఓకు జర్నలిస్ట్ నాయకులు వినతి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులకు నూతన అక్రోషన్లో మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలోని ఆర్డీవో కార్యాలయంలోని ఏవో కి జర్నలిస్టులు వినతి ఇవ్వడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ వర్కింగ్ జర్నలిస్టులకు కొత్త అక్డేషన్లో ప్రభుత్వం వెంటనే జారీ చేయాలని పోయిన ప్రభుత్వం ఇచ్చిన అక్టేషన్ లోనే కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెన్యువల్ చేయడం జరుగుతుంది తప్ప నూతన అక్కడేషన్లో ఇవ్వడం లేదని కావున 2019 సంవత్సరం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 23 వేల మంది జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఉండగా 2019 నుండి 2024 మధ్య కాలంలో ఉన్న ప్రభుత్వం 9,000 మందికి కుదించి అక్రిడేషన్ ఇవ్వడం జరిగినది. కుటాల ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంస్థ పూర్తవుతున్నాం వాటినే రెన్యువల్ చేయడం జరుగుతుంది తప్ప నూతనంగా ఇవ్వాలని. నూతన అక్కడ దేశంలో వచ్చిన తర్వాతనే వర్కింగ్ జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డు పతాకం పూర్తి స్థాయిలో వర్తింపు అవుతుందని కావున రాష్ట్రంలో అమల్లో ఉన్న వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ కార్డు పథకంలో కొన్ని లోటుపాట్లు ఉన్నాయి వాటిని కూడా పూర్తిస్థాయిలో సవరించేందుకు డబ్ల్యు జే హెచ్ ఎస్ పతాకం అమల్లో ఎదురవుతున్న రోజువారి సమస్యలను పరిష్కారానికి సమాచార శాఖ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులతో ఒక త్రిపాక్షిక పరివేక్షణ యంత్రంగానే ఏర్పాటు చేసే జర్నలిస్ట్ ఆరోగ్య భద్రతకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇతర రాష్ట్రంలో ఇస్తున్న గౌరవప్రదమైన జీతాన్ని మన రాష్ట్రంలో ఉన్న అమలు చేయాలని కోరారు.. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని కూటమి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని, రాష్ట్ర జిల్లా స్థాయి అక్రిడేషన్ కమిటీలలో జర్నలిస్ట్ యూనియన్ ప్రాతినిథ్యం కల్పించాలని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2016 సంవత్సరంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జర్నలిస్టు కొరకు ప్రవేశపెట్టిన ప్రమాద బీమా పథకాన్ని 2019 నుండి 24 వరకు పాలించిన ప్రభుత్వం దాన్ని నిలిపివేసింది ఆ బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని కోరారు. వినతికే స్పందించిన ఏవో మీ విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజేయు మెంబర్ శ్రీనివాసులు , ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ గౌరవాధ్యక్షులు భూమిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి పులివెందుల ఏపీడబ్ల్యూజే నాయకులు రమణారెడ్డి, చంద్ర మోహన్ రెడ్డి,ప్రభంజన్, మురళి,చాంద్ భాషా, శంకర్ రెడ్డి,శేషు, అరుణ్ ,రాము,నరసింహులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం మీద అవగాహన సదస్సు




**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఎస్. వి.ప్రవీణ్ కుమార్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్, ప్రకృతి వ్యవసాయ విభాగం, రైతు సాధికార సంస్థ వారీ ఆధ్వర్యం లో పులివెందుల లో ఐ జి జి ఏ ఏ ఆర్ ఎల్ , అకాడమి లో సమా చార హక్కు చట్టం 2005 మీద ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో లో యంగ్ ప్రొఫెషనల్ భరత్, మరియు ఇతర మెంటార్, ఫార్మర్ సైంటిస్టులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా




**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని ఈగల్ అధికారులు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం 'ఈగల్' ( ఎలైట్ యాంటి నార్కోటిక్స్ (గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్) ఆధ్వర్యంలో కడప నగరంలోని శ్రీ సాయి జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, ఇతర డ్రగ్స్ కట్టడి చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఈగల్ పేరుతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎన్.డి.పి.ఎస్ చట్టాలు, ఎన్.డి.పి.ఎస్ చట్టంలోని కఠిన శిక్షలు వారికి వివరించారు. ఇంటి సమీపంలో, లేదా కళాశాల సమీప ప్రాంతాల్లో ఎక్కడైనా డ్రగ్స్ దుర్వినియోగం లేదా గంజాయి విక్రయాలపై సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు అందించాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు, అధ్యాపకులు మాదక ద్రవ్యాల నివారణలో భాగస్వాముల వుతామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజగోపాల్ రెడ్డి, నార్కోటిక్ సెల్ ఎ.ఎస్.ఐ మల్లయ్య, 'ఈగల్' హెడ్ కానిస్టేబుల్ అయూబ్ ఖాన్.

# ఆ విద్యుత్ తీగలు ప్రమాదకరమే

## పరిస్థితిని గ్రహించని విద్యుత్ అధికారులు




**పెండ్లిమర్రి,, మేజర్‌న్యూస్ :** మండలంలోని వెల్లటూరు గ్రామం ప్రధాన రహదారి నుండి గ్రామంలోకి వెళ్లే దారి మలుపులో విద్యుత్ తీగలు క్రిందకు వేలాడుతున్న వైనం మనం గమనించవచ్చు... నీ విద్యుత్ తీగల వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. ముఖ్యంగా ఈ దారి గుండా బోర్ వెల్స్‌కు సంబంధించిన వాహనాలు,, మట్టి తీసుకెళుతున్న ట్రిప్పర్ లు విద్యుత్ తీగల కు అందుబాటులో వెళుతుండటం గమనార్హం.... ఈ విషయాన్ని విద్యుత్ అధికారులు గమనించక పోవడం కూడా గమనార్హమే... గతవారం క్రితం ట్రాక్టర్లో వేరు సెనగ కట్టెతో వెళుతున్న ఓ ట్రాక్టర్ కు విద్యుత్ తీగలు తగలటం, అదృష్టవశాత్తు ఆ సమయం లో విద్యుత్తు లేకపోవడం పెద్ద ప్రమాదమే తప్పిందని చెప్పవచ్చు.. ఈ విషయంపై విద్యుత్ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని సమస్యను సవరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు..

# ఏకాగ్రతతోనే లక్ష్యసాధన సాధ్యం

## బ్రహ్మకుమారి ప్రదీప అక్కయ్య




**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** ఏకాగ్రత, నిగ్రహం, పట్టుదలతో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని ఓం శాంతి నగర్ బ్రహ్మకుమారీల సేవా కేంద్రం బాధ్యులు బ్రహ్మకుమారి ప్రదీప అక్కయ్య అన్నారు. మంగళవారం కడప నగరంలోని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో డ్రైవర్లకు జరుగుతున్న ప్రమాద రహిత శిక్షణ శిబిరానికి బ్రహ్మకుమారీలు వెళ్లారు. అలాగే నగరంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్, జిల్లా విపత్తుల నిర్వహణ, అగ్నిమాపక శాఖ కార్యాలయానికి వెళ్లి అక్కడ అధికారులు, సిబ్బందికి రాఖీలు కట్టి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రదీప అక్కయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉండాలని, భగవంతుడు ప్రజలకు సేవ చేసే అదృష్టం ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చారని తెలిపారు. ముఖ్యంగా ఆర్టీసి బస్సు డ్రైవర్లు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా బస్సులను నడపాలని సూచించారు.రాఖీలు కట్టిన తమకు మీరిచ్చే అమూల్యమైన బహుమతి అదేనన్నారు. ధూమపానం,మద్యపానం లాంటి అలవాట్లకు దూరంగా ఉండాలని ఉద్బోధించారు. బ్యాంకు ఉద్యోగులు ప్రజలకు ఆర్థిక సంబంధమైన సేవలను ఎంతో ఓపికగా అందిస్తున్నారన్నారు. నగదు వ్యవహారంలో జాగ్రత్తగా, చురుకుగా ఉండాలని సూచించారు. ఏమైనా విపత్తులు, అగ్ని ప్రమాదాల జరిగితే ముందుగా మన దగ్గరికి వచ్చి ఆదుకునేది అగ్నిమాపక శాఖే అని తెలిపారు. ప్రమాదాలు జరిగిన సమయంలో వాటిని అదుపు చేసే క్రమంలో అతి జాగ్రత్తగా , ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈనెల 9 తేదీన రాఖీ పౌర్ణమి నేపథ్యంలో సోదరులను కలిసి రాఖీ కట్టడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. మీ విధి నిర్వహణను సక్రమంగా నిర్వర్తించి ప్రజలకు సేవలు అందిస్తే అదే మీరు అక్కయ్యలకి ఇచ్చే బహుమతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి విశ్రాంత అధికారి పి. శ్రీనివాసరావు, బ్రహ్మకుమారి ప్రదీప్ అక్కయ్య, ఆయా శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు

# పంటల భీమా గడువు 14వరకు ఉంటుంది

## మండల వ్యవసాయ అధికారి గంగాధర్ రెడ్డి




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** పంటల బీమా గడువు ఆగస్టు 14వ తేదీ వరకు ఉంటుందని మండల వ్యవసాయ అధికారి ఈ.గంగాధర్ రెడ్డి అన్నారు. మైదుకూరు మండలంలోని శివపురం మరియు డాంఖానపల్లె గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం మైదుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. కృష్ణమూర్తి మరియు మండల వ్యవసాయ అధికారి ఈ. బాల గంగాధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ గ్రామంలో ఎక్కువగా వరి పంట సాగు చేస్తారని నారుమడి దగ్గర నుండి పంటకోత వరకు తీసుకోవాల్సిన ఎరువుల యాజమాన్య పద్ధతుల గురించి చెప్పడం జరిగింది.అలాగే మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకం యొక్క అమౌంటు రైతుల యొక్క బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగిందని పేమెంట్ స్టేటస్ చెకింగ్ కోసం లింకును కూడా ఇవ్వడం జరిగిందని వివరించారు. అలాగే అన్నదాత సుఖీభవ అమౌంటు పడకపోవడానికి గల కారణములను కూడా వివరించడం జరిగింది. క్రాప్ ఇన్సూరెన్స్ కి సంబంధించి ఉల్లి, జొన్న,మినుము, కంది, పసుపు పంటలకు ఇన్సూరెన్స్ నమోదు చేసుకునేందుకు ఆగస్టు 14 వరకు గడువును పెంచడం జరిగిందన్నారు. ఆయా పంటలు సాగుచేసిన రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పంట నమోదు ప్రాముఖ్యతను రైతులకు వివరించడం జరిగింది. పంటలు సాగు చేసే ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు ఆత్మ బీటీఎం పూర్ణచంద్రశేఖర్ మాట్లాడుతూ ఆత్మ స్కీమ్స్ సంబంధించిన పథకాల గురించి వివరించారు.అలాగే ఏపీఎఫ్ఆర్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ గురించి వివరి ంచడం జరిగింది.ఈ కార్యక్రమం నందు గ్రామ సర్పంచ్ లు, రైతు సేవ కేం ద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్‌లు ఇవ్వాలి

తహసిల్దార్ శివరాం రెడ్డికి - వినతి పత్రం

ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ బాబు



**కమలాపురం మేజర్‌న్యూస్ :** అర్హులైన ప్రతి జర్నలిస్టులకు నూతనంగా అక్రిడేషన్లు జారీ చేసి ఇవ్వాలని ఏపీయూడబ్ల్యూజే కడప జిల్లా ఉపాధ్యక్షుడు గెంటెం సురేష్ బాబు అన్నారు, జర్నలిస్టుల కోరికల దినోత్సవం సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే యూనియన్ ఆధ్వర్యంలో కమలాపురం రెవిన్యూ ఆఫీసు నందు తహసిల్దార్ శివరాం రెడ్డికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మహమ్మద్ రఫీ, మస్తాన్ యాదవ్, చంద్ర, రవి కుమార్ విజయబాబు, చెన్నకేశవులు లతో కలిసి వినతి పత్రం అందించిన గెంటమ్ సురేష్ బాబు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్కింగ్ లో ఉన్న జర్నలిస్టులకు నూతనంగా అక్కడేషన్ లు జారీ చేసి ఇవ్వాలన్నారు, గత ప్రభుత్వం జారీచేసిన అక్రిడేషన్లను మూడు నెలలకు ఒకసారి రెన్యువల్ చేస్తూ ఇవ్వడం వలన వర్కింగ్ లో ఉన్న జర్నలిస్టులు ఎన్నో సదుపాయాలు కోల్పోతున్నారని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్లు ఇవ్వాలని తెలిపారు, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సదుపాయాల విషయంలో జాప్యం చేయడం సరి కాదని వెంటనే స్పందించి నూతన అక్రిడేషన్ లతోపాటు అన్ని సదుపాయాలు కల్పించాలని కోరారు, ఎన్నికల ముందు జర్నలిస్టులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం దాటిన నూతన అక్రిడేషన్లు జారీ చేయలేదని ఈనెల ఆగస్టు 31కి రెన్యువల్ అయిన అక్రిడేషన్ల గడువు పూర్తవుతుందని మరల రెన్యూవల్ చేయకుండా కొత్త అక్రిడేషన్లు ఇవ్వాలన్నారు..

# గుణకణపల్లి గ్రామంలో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించారు



**లింగాల మేజర్‌న్యూస్ :** పులివెందుల రూరల్ సిఐ ఎన్.వి.రమణ ఆదేశాల మేరకు లింగాల పోలీసులు హెడ్ కానిస్టేబుల్ రైటర్ రాజు వారి బృందం గుణకణపల్లి గ్రామంలో బెల్టు షాపులలో మద్యం అమ్ముతున్నట్లు సమాచారం తెలుసుకొని ఆ గ్రామంలో దాడులను నిర్వహించారు. లోమడ శ్రీనివాసుల వద్ద మద్యం 19 బాటలు దొరికినట్టు శ్రీనివాసులపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ రాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ లింగాల మండల వ్యాప్తంగా ఎక్కడైనా మద్యం దొరికిన, బెల్ట్ షాపులు పెట్టిన, వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపుతామని హెచ్చరించారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలి



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల కోరికల దినోత్సవం సందర్భంగా మంగళవారం మైదుకూరు నియోజకవర్గం ఏపీడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షుడు కరెడ్ల కృష్ణ , మండల అధ్యక్షుడు లెక్కల సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా ప్రతినిధులు తాసిల్దార్ కార్తీక్ కు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం మండల విలేకరుల సంఘం ఉపాధ్యక్షుడు అంబిశెట్టి వెంకటసుబ్బయ్య (సూర్య విలేకరి ),కార్యదర్శి సోమిరెడ్డిపల్లి నారాయణ (విశాలాంధ్ర ) కె నాగేష్ ఆంధ్రజ్యోతి, తిప్పన నాగేంద్రబాబు , (న్యూస్ రీడర్ జిల్లా విలేఖరి ) ముండ్లపాటి చంద్రశేఖర్ (భూమిపుత్ర ) రసూల్ (ఆంధ్ర వార్త) మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ మంజూరు చేయడం రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ కార్డుల లోటుపాట్లను సవరించి ప్రయోజనకరంగా డబ్ల్యూజెహెచ్ పథకం వర్తింపజేయాలి, జర్నలిస్టులకు అక్రిడేషన్ జారీ జాప్యం చేయడం వల్ల అనేక సదుపాయాలను కోల్పోతున్నాం అన్నారు. జర్నలిస్టులకు ఇస్తామన్న ఇల్లు స్థలాలను పట్టాలను వెంటనే మంజూరు చేయాలి. పలు డిమాండ్లపై నిరసన తెలియజేశారు.

# విద్యుత్ ఛార్జీల పెంపును వెంటనే విరమించుకోవాలి

సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్




**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** విద్యుత్ చార్జీలు పెంచినా, స్మార్ట్ మీటర్లు బిగింపును ఉపసంహరించుకుంటే మరో బషీర్బాక్ తరహా ఉద్యమం తప్పదని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ తెలిపారు. మంగళవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో సోమిరెడ్డిపల్లి సచివాలయం 1 సచివాలయం 2 సచివాలయం 3 తోట్లపల్లె సచివాలయం, మల్లెపల్లె సచిలయం కార్యదర్శులకు, మరియు వారి సిబ్బంది కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ. చంద్రబాబు నాయుడు విద్యుత్ సంస్కరణ నేనే తెచ్చానని సంకల అనడం కాదు ఆ సంస్కరణలు ప్రజల పైన పెను బారాలుగా మారుతున్నాయన్నారు. గతంలో విద్యుత్ సంస్కరణలు విద్యుత్ చార్జీలు పెంచడంతో ప్రజా తిరుగుబాటుతో ప్రభుత్వం కూలిపోయిందని గుర్తు చేశారు. స్మార్ట్ మీటర్ బిగించడం ఎంతోమంది విద్యుత్ వెలుగుల నుండి దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు రైతులు అధిక ధరలు చెల్లించలేక వ్యవసాయం మానుకునే స్థితి వస్తుందన్నారు. విద్యుత్ వినియోగించుకోవడం ప్రతి పౌరుడి హక్కుగా ఉన్న సమయంలో స్మార్ట్ మీటర్లు బిగించడం అంటే ప్రజల ప్రాథమిక హక్కులు కాలరాయటమే అన్నారు. స్మార్ట్ మీటర్ అంటే మొబైల్ లాంటిదే అని ముందు రీచార్జ్ చేసుకుంటే విద్యుత్ సరఫరా ఉంటుంది లేకపోతే సరఫరా నిలిపివేస్తారని దీంతో మొత్తం చీకటిమయమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులతో పాటు తోట్లపల్లె సర్పంచ్ లక్ష్మీదేవి మద్దతు తెలిపి పాల్గొన్నారు. గోవింద్, హరి, అజయ్ నాయకులు రాహుల్, భాగ్యమ్మ, అరవింద్, చిన్నప్ప, ప్రదీప్, శ్రీను, వీర గురుడు, తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ బిల్ ముట్టుకుంటే షాక్

- విద్యుత్ చార్జీల పెంపు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** టిడిపి కూటమి పాలనలో విద్యుత్ చార్జీలు విపరీతంగా పెరిగాయని, బిల్లు ముట్టుకుంటే షాక్ కొట్టే విధంగా ఉందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. మంగళవారం సిపిఐ, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల పెంపు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ వైకాపా, టిడిపి కూటమి పార్టీలు రాష్ట్రానికి రాహు కేతువులుగా దాపురించాయని అన్నారు. జగన్ అరచేతిలో వైకుంఠం చూపిస్తే, చంద్రబాబు కైలాసం చూపిస్తున్నాడని మండిపడ్డారు. ఇరు పార్టీలు ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచమని, తగ్గిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక మాట తప్పారని విరుచుకుపడ్డారు. అలాగే ఎలక్ట్రానిక్ మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని, వీటి వల్ల విద్యుత్ చార్జీలు 15 శాతం పెరుగుతాయన్నారు. వీటిని తొలగించాలని, విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. లేదంటే గత ఎన్నికల్లో వైకాపాకు పట్టిన గతే టిడిపి కూటమికి పడుతుందని తులసిరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వెంకట రాములు, చాంద్ బాషా, ఈశ్వరయ్య, అమీర్ బాషా, మల్లేష్, అనిల్, కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, హన్సిక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళకే జీవితాన్ని అంకితం చేసిన భజన పుల్లయ్య వారి మృతి పట్ల పలువురి సంతాపం



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన గొప్ప కళాకారులు భజన పుల్లయ్య కళకే తన జీవితాన్ని అంకితం చేశారని పలువురు కొనియాడారు.సోమవారం అర్థ రాత్రి జడ కోలాటం గజ్జ పూజ ఉత్సాహంగా చేయిస్తున్న పుల్లయ్య హఠాత్తుగా మృతి చెందడం పట్ల అధికారులు, కళాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు విచారం వ్యక్తం చేశారు. మంగళవారం లింగారెడ్డి పల్లి లో భజన పుల్లయ్య భౌతిక కాయానికి క్యాట్ టెక్నికల్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు చిగిచెర్ల రవీంద్ర రెడ్డి, యువ చైతన్య యువజన సేవా సంఘం అధ్యక్షుడు మన్నెం.చలపతి రావు లు నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. భజన పేరునే ఇంటి పేరు పేరుగా మార్చుకున్న పుల్లయ్య ఇక లేరనే విషయాన్ని నమ్మలేకుండా ఉన్నామని వారు అన్నారు. చెక్కభజన, జడ కోలాటం కళారూపాల ప్రదర్శనలో ఆయనకు ఆయనే సాటి అని కడప మేరా యువ భారత్ జిల్లా యువ అధికారి బి.ప్రదీప్ కుమార్,గణాంక అధికారి ఎంసి బాబు రెడ్డి లు కొనియాడారు.నిజానికి భజన అంటే పుల్లయ్య, పుల్లయ్య అంటే భజన అనే స్థాయి వరకు తన జీవితాన్ని మలుచుకున్న కళాకారుడు అని వారు అన్నారు.రెండు తెలుగు రాష్ట్రాలలో జానపద కళా రంగంలో భజన పుల్లయ్య అంటే తెలియని కళాకారుడు లేదంటే అతిశయోక్తి కాదని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు చిగిచెర్ల.కృష్ణా రెడ్డి అన్నారు.చెక్కభజన ప్రదర్శన ఇస్తూనే తన జీవితానికి ముగింపు పలికిన పుల్లయ్య పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం జానపద కళల శాఖలో ఇన్స్ట్రక్టరుగా పనిచేస్తూ ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారని గుర్తు చేశారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

- యూనియన్ బ్యాంక్ డిప్యూటీ రీజనల్ హెడ్ రంజిత్ కుమార్

**చక్రాయపేట మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కడప డిప్యూటీ రీజనల్ హెడ్ రంజిత్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని గంగారపు వాండ్లపల్లిలో వివిధ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎం సురక్ష బీమా యోజన, పిఎం జీవన జ్యోతి, పశువుల బీమా యోజన, రీకైవైసీ, అటల్ పెన్షన్ యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పలు జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాగులగుట్టపల్లి సీనియర్ మేనేజర్ సురేష్ బాబు, మేనేజర్ జిలాని బాషా తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

### బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు సగిలి గురప్ప



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా కమిటీ సమావేశం నగరంలోని స్థానిక బిఎస్పి జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన బిఎస్పీ కడప జిల్లా అధ్యక్షులు సగిలి గురప్ప మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ మహనీయుల ఆశయసాధన కేవలం బహుజన్ సమాజ్ పార్టీ ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. మహనీయులు కలలు గన్న ఆశలు, ఆశయాలను భారత రాజ్యాంగ పితమహుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు ద్వారా సాధించ వచ్చన్నారు. గ్రామ స్థాయి ప్రజలకు పూలే దంపతుల నుండి బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్సీ రామ్ వరకు చరిత్రను బోదించాలని సూచించారు. కాన్సీ రామ్ తన రాజకీయ చరిష్మాతో ఒక సామాన్య మహిళ మాయావతిని 4 పర్యాయలు ఉత్తర్ ప్రదేశ్ కు ముఖ్యమంత్రిని చేశారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కొరకు బహుజన్ సమాజ్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి బాలచంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి బేబీ ,జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర, జిల్లా కార్యదర్శి రవికుమార్, జిల్లా కోశాధికారి పలుకూరి ఏసోబు, ప్రొద్దుటూరు అసెంబ్లీ అధ్యక్షులు కిరణ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## 13వ వార్డు సమస్యలపై మున్సిపల్ అధికారులతో పర్యటించిన ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇం చార్జ్ ఇర్ఫాన్ భాష 13వ వార్డు సమస్యలపై మున్సిపల్ అధికారు లతో పర్యటించారు. మంగళవారం స్థానిక శివాలయం కూడలి వద్ద నుండి కశెట్టి హైస్కూల్ వరకు పర్యటించి వార్డులోని సమస్యలు త్వరితగతిన పరిష్కరించి అవి పున రావృతం కాకుండా చూడాలని ఆయన అధికారులను కోరారు. మున్సిపల్ అధికారులు అయిన ఎంఈ, డిఈ, ఏఈ, టౌన్ ప్లానింగ్ అధికారి, శానిటేషన్ సిబ్బంది అలాగే సచివాలయ సెక్రటరీలతో తన వార్డు నందు పర్యటించి, స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని, మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, ఎప్పటికప్పుడు మురుగు కాలువలలో పేరుకుపోయిన సిల్ట్ తీసివేయాలని, రానున్న వర్షాకాలం నేపథ్యంలో వార్డు మరియు పట్టణంలో వ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని, అలాగే మైదుకూరు రోడ్డు నందు నూతనంగా నిర్మించిన ప్లాట్ఫార్మ్ వద్ద పాత్ హెూల్స్ ఏర్పాటుచేసి అందులోని చెత్తను తీయాలని, వర్షపునీరు రోడ్లపై నిలవకుండా చేయాలని అందుకు తగిన ప్రణాళిక రచించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు. సున్నంబట్టి వీధిలోని దశాబ్దాలుగా ఉన్న సమస్యను 90% పూర్తి చేశామని మిగితా పని కూడా పూర్తి చేస్తే అక్కడి ప్రజలు ప్రశాంతంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత ఉపకరణాలు

### 250 దరఖాస్తులు స్వీకరణ - ఎంపీడీవో కేజీయ..



కమలాపురం, మేజర్‌న్యూస్: నియోజకవర్గమైన కమలాపురం వల్లూరు మండలాలకు సం బంధించి వికలాంగుల (డిజే బుల్) పరికరాల కోసం పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో కేజియ తెలిపారు, ఈ రెండు మండలాలకు సంబంధిం చి మంగళవారం 250 దరఖాస్తులు వచ్చాయన్నారు, చెవి వెనుక ధరించే వినుకుడి పరికరాలు వీల్ చైర్లు బ్యాటరీ ట్రై సైకిళ్లు కృత్రిమ అవయవాలు అంధుల చేతి కర్రలు తదితర వాటికి దివ్యాంగులు దరఖాస్తులు చేసుకున్నారన్నారు, వారి అవసరాలను గుర్తించి సంబంధిత పరికరాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు..

## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :**79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలు నందు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయాల్సిన ముందస్తు ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,డిఆర్వో విశ్వేశ్వర నాయుడు ..లతో కలసి అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఈ నెల 15న స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకల్లో.. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను, వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమర యోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిథులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరైన వారికి తాగునీటిని సరఫరా, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని కడప మునిసిపల్ కమీషనర్ ను ఆదేశించారు. ఆహ్వాన పత్రికలు, ప్రోటోకాల్ అంశాలపై జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలనీ డిఆర్ఓ ను ఆదేశించారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించి జిల్లాలో సాధించిన ప్రగతిని చాటిచెప్పేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాళ్ళను ఏర్పాటు చేయాలని డిఆర్డీఏ, డ్వామా, అగ్రికల్చర్ మెప్మా, ఐసిడిఎస్ పంచాయతీరాజ్, హార్టికల్చర్ , ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, డియంహెచ్ఓ తదితర శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉదయం పెరేడ్ మైదానంలో, సాంస్కృతిక కార్యాక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండువగా సాగేలా సంసిద్ధం చేయాలని డీఈవోను ఆదేశించారు. ఆయా శాఖల్లో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేయడానికి సంబంధిత ప్రతిపాదిత జాబితాను నిర్ణీత గడువు లోపు అందించాలని ఆదేశించారు. జాతీయ పతాక ఆవిష్కరణ, పోలీసుల మార్చి ఫాస్ట్ లో ఎన్ సిసి కేడెట్లను భాగస్వామ్యం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా, అత్యంత జాగ్రత్తగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో కడప, జమ్మలమడుగు ఆర్డీఓలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, సీపీవో హజ్రతయ్య, డిఆర్డీఏ, డ్వామా, మెప్మా పీడిలు రాజ్యలక్ష్మి, ఆది శేషా రెడ్డి,కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ జెడి చంద్ర నాయక్,డిఎంహెచ్ వో నాగరాజు, అండ్ బి , పంచాయతీ రాజ్ , ఆర్టీసీ తదితర అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దచియ్యపాడులో పొలంపిలుస్తుంది కార్యక్రమం



**చాపాడు మేజర్‌న్యూస్ :** మంగళవారం చాపాడు మండల పరిధి లోని పెద్దచియ్యపాడు,తప్పేట ఓబయపల్లె గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేవి పద్మాలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులు సమస్యలు తీర్చడానికే పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా వరి పొలాలు సస్య రక్షణపై రైతులకు అవగాహన కల్పించడం, రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వాడటం, లాభసాటి వ్యవసాయంపై రైతు లకు అవగాహన కల్పించడం, తదితర అంశాలను వివరించడం జరు గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో స్వప్న, అన్నవరం విఏఏ చిట్టీబాబు, చియ్యపాడు విఏఏ బేబీ మరియు రైతులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

### పరిస్థితి విషమం



**పులివెందుల క్రైమ్, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని నగిరిగుట్టకు చెందిన ఇసుకపల్లి సతీష్ కుమార్ రెడ్డి ద్విచక్ర వాహనంపై వస్తుండగా మార్కెట్ యార్డ్ సమీపంలోని జగనన్న కాలనీ వద్ద ప్రముఖ ప్రైవేట్ పాఠశాల సంస్థకు చెందిన కారు ఢీకొనడంతో సతీష్ కుమార్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆసుపత్రి తరలించడం జరిగింది పరిస్థితి విషమంగా ఉందనని వైద్యులు తెలిపారు. ఈ విషయంపై పోలీసులు పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.

## ప్రచార జోరు పెంచిన ఎన్డీయే కూటమి అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచార జోరు పెంచిన ఎన్డీయే కూటమి అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి ప్రచార జోరు పెంచడం జరిగింది. పులివెందుల మండల జడ్పీటీసీ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా మంగళవారం పులివెందుల మండలంలోని నలపురెడ్డిపల్లె గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి, ,ప్రభుత్వ విప్ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి,కడపజిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పూత్తా చైతన్య రెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ,జమ్మలమడుగు టీడీపీ ఇంచార్జ్ భుపేష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి రాష్ట్ర మార్క్ ఫైడ్ డైరెక్టర్ శశి భూషణ్ రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని పులివెందుల మండల జడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతిరాం హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండలంలోని కలసపాడు సచివాలయంలో శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడినవి శాంతిరాం హాస్పిటల్ వైద్యులు కె ఎస్ ఎన్ స్వామి రామస్వామి నాయక్ మాట్లాడుతూ మా హాస్పిటల్ పరిధిలోని అత్యంత ఖరీదైన ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహిస్తామని అవసరమైతే ఉచితంగా కంటిఆపరేషన్లు చేపడతామని వారు అన్నారు మత్తు సూది లేకుండా కంటిలో శుక్లాల ఆపరేషన్ చేయబడునని వారన్నారు ఈ కార్యక్రమంలో కలసపాడు సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి సుజన సర్పంచ్ శివ లీల వైసిపి నాయకులు రాంబాబు రమణయ్య స్వామి మండల ప్రజలు పాల్గొన్నారు